TGTEL/25/A0880

# నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY

మల్కాజిగిరి సంపుటి : 01 సంచిక : 64 శనివారం, మార్చి 28, 2026, పేజీలు - 08 వెల : 4/-

న్యాయమిత్ర న్యూస్
నమస్తే భారత్ NAMASTHE BHARAT TELUGU DAILY
- ఎడిటర్ డెస్క్ - 9490617666

## భద్రాద్రి రాముల వారి కల్యాణ మహోత్సవం
# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం:** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సతీసమేతంగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి .. సంప్రదాయం ప్రకారం సీతారాములకు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. శ్రీరామనవమి రోజున పాలకులు పట్టువస్త్రాలు సమర్పించడం గోల్కొండ నవాబుల కాలం నుంచి ఆనవాయితీగా వస్తోంది. ఈ సంప్రదాయాన్ని గౌరవిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి సతీసమేతంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పిం చారు.కేసీఆర్ తర్వాత తెలంగాణ సీఎంగా బాధ్యతలు చేపట్టిన రేవంత్ రెడ్డి భద్రాచలం రాములవారి పట్ల తన భక్తిని చాటుకుం టున్నారు. ఆయన క్రమం తప్పకుండా ఏటా భద్రాచలంలో జరిగే సీతారాముల కళ్యాణానికి హాజరవుతున్నారు. గతంలోనూ సీఎంలు ఏటా శ్రీరామనవమికి భద్రాచలం వెళ్లేవారు. కానీ కేసీఆర్ మాత్రం రెండు పర్యాయాలు మాత్రమే స్వయంగా వెళ్లగలిగారు.కేసీఆర్ హయాంలో యాదగిరిగుట్టలోని లక్ష్మీనరసింహ ఆలయాన్ని అద్భుతంగా తీర్చిదిద్దారు. భద్రాచలం ఆలయాన్ని సైతం రూ.100 కోట్లతో అభివృద్ధి చేస్తామని కేసీఆర్ గతంలో హామీ ఇచ్చారు. అయితే ఆ మేరకు నిధులను విడుదల చేయలేదు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం రాముడి పట్ల తన భక్తిని చాటుకుంటున్నారు.మూడు దశల్లో భద్రాచలం ఆలయ విస్తరణ కోసం రూ.586 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాజెక్టు తొలి దశలో భాగంగా రూ.351 కోట్లతో చేపట్టే పనులకు శ్రీరామనవమి రోజునే సీఎం శంకుస్థాపన చేశారు. కేసీఆర్ భద్రాచలం ఆలయానికి ప్రాధాన్యం ఇవ్వకపోవడానికి ఆయన కారణాలు ఆయనకు ఉండొచ్చు. అలాగే భద్రాచలం ఆలయ అభివృద్ధి కోసం పాటుపడటానికి రేవంత్ రెడ్డికి కూడా కారణాలు ఉన్నాయి. గత మూడు ఎన్నికల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచింది. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నియోజక వర్గంలో మాత్రమే గులాబీ పార్టీ గెలిచింది. 2018 ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా కేసీఆర్ హవా నడిచింది. అయితే ఆ ఎన్నికల్లోనూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కేసీఆర్ పార్టీకి ఒక్క సీటే వచ్చింది. 2023 ఎన్నికల్లోనూ భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. అది కూడా స్వల్ప మెజార్టీతోనే. కొత్తగూడెంలో కాంగ్రెస్ మిత్రపక్షమైన సీపీఐ గెలవగా.. మిగతా అన్ని నియోజకవర్గాలు కాంగ్రెస్ ఖాతాలో చేరాయి.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాగా వేయడానికి కేసీఆర్ పార్టీ చేసిన ప్రయత్నాలేవి ఫలించలేదు. అదే సమయంలో ఈ జిల్లా ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతుగా నిలిచారు.

ఇప్పుడు రేవంత్ రెడ్డి భద్రాచలాన్ని అభివృద్ధి చేయడానికి ఇది కూడా ప్రధాన కారణమే. భద్రాచలాన్ని కేసీఆర్ నిర్లక్ష్యం చేస్తే.. రేవంత్ డెవలప్ చేస్తున్నాడనే పేరుతోపాటు.. కష్టసమయంలో అండగా నిలిచిన ప్రాంతం రుణం తీర్చుకుంటున్నాడనే ఖ్యాతి కూడా రేవంత్ సొంతం కానుంది. రేవంత్ రెడ్డి సర్కారు ఇచ్చిన మాటకు కట్టుబడి మరో రెండున్నరేళ్లలో భద్రాచలం రూపురేఖలను మార్చగలిగితే.. వచ్చే ఎన్నికల్లో అది కాంగ్రెస్ పార్టీకి అనుకూలించే అవకాశం ఉంది.

## హైదరాబాద్‌లో ఘనంగా
# శ్రీరామ శోభాయాత్ర



**హైదరాబాద్ :** శ్రీరామనవమి సందర్భంగా హైదరాబాద్ నగరంలో శోభాయాత్ర భక్తుల కోలాహలం మధ్య కొనసాగుతోంది. సీతారాంబాగ్‌లో శ్రీరామ శోభాయాత్రను రాష్ట్ర గవర్నర్ శివప్ర తాప శుక్లా ప్రారంభించారు. వ్యాయామశాల వరకు శోభా యాత్ర కొనసాగనుంది. ఈ సందర్భంగా గవర్నర్ ప్రసంగించారు. ఎన్నో ఏళ్లుగా హైదరా బాద్ నగరంలో శ్రీరామ శోభాయాత్ర ఉత్సవం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. భారత సంస్కృతిలో రామాయణమనేది అతి విశిష్టమైనదని వెల్లడించారు. ఆదర్శ కుమారుడు, ఆదర్శ పురుషుడిగా శ్రీరాముడిని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఐకమత్యం, భక్తి భావనకు శోభాయాత్ర నిదర్శనంగా నిలుస్తోందని ఆయన వ్యాఖ్యానించారు.

3000కు పైగా పోలీసులతో బందోబస్తు : శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా రాములోరి కల్యాణాలు, శోభాయాత్రలకు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా హైదారాబాద్ సీపీ సజ్జనార్ పేర్కొన్నారు. నగర పరిధిలో 339 ప్రాంతాల్లో కార్యక్రమాలు జరుగు తున్నాయని ఆయన వెల్లడించారు. సీతారాంబాగ్ నుంచి సాగే శ్రీరామ శోభాయాత్రకు 3000కు పైగా పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా వివరించారు. అనుకొన్న సమయానికి శోభాయాత్ర పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లుగా తెలిపారు. శ్రీరామ శోభాయాత్ర శాంతియుతంగా ముగిసేలా ప్రజలు సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టినట్లుగా ఆయన వివరించారు. అంతకుముందు నల్లకుంటలోని పాతరామాలయంలో ఆయన పూజలు నిర్వహించారు. 2010 నుంచి ప్రతి ఏటా శ్రీరామ శోభాయాత్ర : హైదరాబాద్ నగరంలో శ్రీరామ శోభాయాత్ర 2010లో ప్రారంభమైంది. అనతి కాలంలోనే దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా శోభాయాత్రను నిర్వహిస్తున్నారు. సీతారాం బాగ్ నుంచి హనుమాన్ జిమ్ వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో, ప్రశాంతంగా జరుపుకోవాలని హైదరాబాద్ పోలీసులు కోరారు. శ్రీరామనవమి శోభాయాత్రను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ఏర్పాట్లు చేశారు.

## కవిత కొత్త పార్టీకి ముహూర్తం ఖరారు..
# ఏప్రిల్ 25న జెండా ఆవిష్కరణ





**నిజామాబాద్, మార్చి 27:** నూతన రాజకీయ పార్టీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు కొత్త పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌లోని మునీరాబాద్ వద్ద అద్వయ ఫంక్షన్ హాలులో జెండా ఆవిష్కరణ చేస్తామని ప్రకటించారు. ఆ సమయంలోనే పార్టీ పేరును కూడా ప్రకటించనున్నట్లు తెలిపారు. కార్యకర్తలంతా సమయానికి చేరుకోవాలని, ప్రతి గ్రామం నుంచి తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు. యువతకు, మహిళలకు ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఆడబిడ్డల్లో మార్పు తేవడానికి ఓ మహిళగా ఈ పార్టీని పెడుతున్నానని తెలిపారు. బీసీ బిల్లు సాధించడం తమ వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. బీసీలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు తరలిరావాలని కవిత పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయాలను శ్రీరాముడి స్ఫూర్తితో గమనించాలని కవిత అన్నారు. 'నేను నిజామాబాద్ బిడ్డను. ఈ మట్టి మంచిది. ఇక్కడి నుంచి తీసుకునే ఏ నిర్ణయమైనా సక్సెస్ అయింది' అన్నారు. గతంలో బీఆర్ఎస్ హయాంలో ఉన్నప్పుడు.. నీళ్లు, నిధులు, నియామకాలు సంపూర్ణంగా సాధించలేకపోయమన్నారు కవిత. రోజు ప్రజల అవస్థలు చూశామని వ్యాఖ్యానించారు. అందుకోసమే ఓ కొత్త రాజకీయ పార్టీ రావాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. అందరూ మెచ్చేలా పార్టీ ఉంటుందని, సర్వోదయ తెలంగాణ రావాలని కవిత కాంక్షించారు.'మేము ఎవ్వరికీ బీ పార్టీ కాము. మాది నంబర్ వన్ పార్టీ అవుతుంది. శ్రీరాముడి స్ఫూర్తితో, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని పని చేస్తాం. ఎక్కడి నుంచి పోటీ చేయాలనేది పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. 95 శాతం తెలంగాణ ప్రాంతీయ పార్టీగా, ఇంటి పార్టీగా రాబోతోంది. ప్రజా సమస్యలపై వెంటపడి అడగాలి. ఎంపీ అర్వింద్ మతిమరుపు నాయకుడు. రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ల జాప్యానికి నేనే కారణం అని అన్నారు. ఆయన వచ్చాక ఏం చేస్తున్నారు. అవసరమైతే ఢిల్లీలో లాబీ చేస్తా, గల్లీలో పని చేస్తా' అని కవిత స్పష్టం చేశారు.

## ఇరాన్‌లో 1900 మందికి పైగా మృతి

**అమెరికా, ఇజ్రాయెల్:** ఇరాన్ యుద్ధం 28వ రోజుకు చేరుకుంది. ఇరు పక్షాలు చర్చలపై పట్టువిడవని వైఖరిని అవలంబిస్తుండటంతో యుద్ధం మరింత ముదిరేలా కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువును ఏప్రిల్ 6 వరకు పొడిగించారు. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హార్ముజ్ జలసంధిని వెంటనే తెరిచి ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. అయితే, ఇరాన్ తన పట్టును మరింత బిగించి ఆ ప్రాంతాన్ని తన నియంత్రణలోకి తీసుకుంది. ఒకవైపు అమెరికా దాడులను ఆపినట్లు కనిపించినా, పశ్చిమాసియాకు భారీగా సైనికులను పంపుతోంది. ఇరాన్?కు మద్దతుగా ఉన్న గ్రూపులపై కూడా ఇజ్రాయెల్ విరుచుకపడుతోంది. హెజ్బుల్లా గ్రూపును అణిచివేసేందుకు ఇజ్రాయెల్ తన సైనిక బలగాలను దక్షిణ లెబనాన్‌లోకి భారీగా పంపుతోంది. ఇరాన్ కూడా ఇజ్రాయెల్?పై ప్రతిదాడులు చేస్తోంది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలు సన్నద్ధత, ప్రణాళికలపై
# సీఎంలతో ప్రధాని మోదీ చర్చలు



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం ఐదో వారంలోకి ప్రవేశించిన నేపథ్యంలో దేశంలో ఇంధన, నిత్యావసర వస్తువుల సరఫరాకు ఆటంకం లేకుండా చేసేందుకు కేంద్రం సిద్ధమైంది. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రాల సీఎంలతో వర్చువల్‌గా సమావేశమయ్యారు. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితి మధ్య దేశీయ ఇంధన భద్రతను కాపాడటమే ప్రధాన లక్ష్యంగా ఈ సమావేశం జరుగుతోంది. నిత్యావసర వస్తువుల సరఫరాకు విఘాతం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రజల అవసరాలను తీర్చడంలో టీమ్ ఇండియాగా కలిసికట్టుగా పోరాడాలని ప్రధాని మోదీ ఇప్పటికే సూచించారు. ఈ సంక్షోభం దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని ప్రధాని హెచ్చరించారు.ప్రధాని వీడియో కాన్ఫరెన్స్‌కు దూరంగా ఎన్నికలు జరిగే రాష్ట్రాల సీఎంలుఈ క్రమంలో కొవిడ్-19 తరహాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని ప్రధాని మోదీ ఈ సమావేశంలో వివరించనున్నారు. సమష్టి కృషితో పనిచేసి ప్రస్తుతం నెలకొన్న సవాళ్లను అధిగమించేలా ప్రధాని దిశానిర్దేశం చేయనున్నారు. ఈ సంక్షోభ సమయంలో ఆర్థిక వ్యవస్థను సుస్థిరంగా ఉంచేందుకు రాష్ట్రాలు ఇచ్చే సూచనల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని కేంద్రం తెలిపింది. తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఆయా రాష్ట్రాల సీఎంలకు బదులు సీఎస్‌లు సమావేశంలో పాల్గొన్నారు.

## పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్
# సుంకాలు తగ్గింపు



**అమరావతి:** భారత దేశంలో పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా తగ్గించడంపై ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ప్రధాని మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సామాన్యులపై భారం పడకుండా ఎన్డీయే సర్కార్ నిర్ణయం తీసుకుందని ప్రశంసలు కురిపించారు. 'పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను భారీగా తగ్గించిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు. సామాన్య, మధ్యతరగతి ప్రజలపై భారం పడకుండా ప్రధాని మోదీ తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయం.పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను లీటర్‌కు రూ.10 తగ్గించారు. డీజిల్‌పై పూర్తిగా రద్దు చేశారు. ప్రజలకు ఉపశమనం కలిగించేలా తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రజా సంక్షేమ ప్రభుత్వమని ఎన్డీయే మరోసారి నిరూపించుకుంది. దేశంలో ఇంధన కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం నుంచి ప్రజలకు ఊరటనిస్తూ ఇంధన ధరలు పెరగకుండా భారీగా ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు. అందుకు ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు' అంటూ లోకేశ్ ప్రశంసించారు.

కాగా, శుక్రవారం నాడు పెట్రోల్, డీజిల్ రెండింటిపై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఈ ఎ ఆదేశాలు జారీ చేసింది. నూతన పన్నుల ప్రకారం పెట్రోల్‌పై లీటరుకు రూ.3లు తగ్గగా, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం సున్నాగా మారింది.

## మార్కాపురం బస్సు ప్రమాదం.మృతుల కుటుంబాలకు
# రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా



**మార్కాపురం జిల్లా:** రాయవరం సమీపంలో జరిగిన భీకర బస్సు ప్రమాదంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్పందించింది. ఈ ఘోర ప్రమాద ఘటనపై రాష్ట్ర క్యాబినెట్ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి పట్ల మంత్రులందరూ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున, తీవ్రంగా గాయపడిన వారికి రూ. 2 లక్షల చొప్పున పరిహారం అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నిధులను వీలైనంత త్వరగా బాధిత కుటుంబాలకు చేరవేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.కేవలం ఆర్థిక సాయమే కాకుండా, ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. క్షతగాత్రుల పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించాలని సంబంధిత మంత్రులకు బాధ్యతలు అప్పగించారు. వైద్యులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ, బాధితులకు ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులను చంద్రబాబు ఆదేశించారు.

# దేశ రక్షణలో మరో ముందడుగు



**న్యూ ఢిల్లీ :** భారతదేశం రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసుకొనే దిశగా కీలక ముందడుగు పడింది. ఆధునిక పరిస్థితులకు తగ్గట్టుగా సైనిక అవసరాల కోసం భారీగా యుద్ధ విమానాల కొనుగోలుకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (ణూజ) ఆమోదం తెలిపింది. రూ.2.38 లక్షల కోట్లతో యుద్ధ విమానాలను కొనేందుకు రక్షణ శాఖకు అనుమతి లభించింది. ఈ విషయాన్ని శుక్రవారం రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ (ఎక్స్ వేదికగా వెల్లడించారు.ఆధునిక కాలానికి తగ్గట్టుగా భారత దేశ సైనిక శక్తిని, తెగువను దుర్భేద్యంగా మార్చుకునే దిశగా మరో అడుగు పడింది. డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ శుక్రవారం రూ.2.38 లక్షల కోట్ల యుద్ధ విమానాల కొనుగోలుకు ఆమోదం తెలిపింది.

శనివారం,
మార్చి 28, 2026

నమస్తే భారత్
తెలుగు దినపత్రిక
NAMASTHE BHARAT TELUGU DAILY



# సేవలో నిజమైన భక్తి" భద్రాచలం కెమిస్ట్స్

- శ్రీరామనవమి వేళ పానకం, మజ్జిగ పంపిణీ...
- భక్తుల దాహానికి చల్లని సేవ...
- భద్రాచలం కెమిస్ట్స్ సేవా చొరవ



**నమస్తే భారత్ భద్రాచలం ఆర్ సి రిపోర్టర్ కోట దిలీప్ .:** భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కల్యాణ మహోత్సవం సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఈ పుణ్యక్షేత్రంలో, భద్రాచలం కెమిస్ట్స్ డివిజన్ సభ్యులు సేవా భావంతో ముందుకు వచ్చి పానకం, మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఎండ తీవ్రతను లెక్కచేయకుండా ఆలయానికి విచ్చేసిన వేలాది మంది భక్తులకు చల్లని పానకం, మజ్జిగ అందించి వారి దాహాన్ని తీర్చడమే కాకుండా, సేవలోని నిజమైన పరమార్థాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమం భక్తుల నుంచి విశేష స్పందనను అందుకుంది. కెమిస్ట్స్ సభ్యుల సేవా స్ఫూర్తిని పలువురు అభినందిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని పెంపొందిస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కెమిస్ట్స్ డివిజన్ అధ్యక్షులు పరిమి సోమశేఖర్ మాట్లాడుతూ, "శ్రీరామనవమి వంటి పవిత్ర సందర్భాల్లో భక్తులకు సేవ చేయడం ఎంతో పుణ్యకార్యం. మన వృత్తి ఆరోగ్యానికి సంబంధించినదైనా, సమాజానికి సేవ చేయడం మనందరి కర్తవ్యం. ఈ కార్యక్రమం ద్వారా భక్తులకు కొంత ఉపశమనం కలిగించగలిగితే అదే మా సంతోషం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన పలువురు సభ్యులు చురుకుగా పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భద్రాచలం కెమిస్ట్స్ సభ్యుల ఈ సేవా కార్యక్రమం భక్తి, సేవ, సామాజిక బాధ్యతల సమ్మేళనంగా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచారు.

# మక్తల్ మున్సిపాలిటీ నందు శ్రీరామనవమి సందర్భంగా




**నమస్తే భరత్,,,27/3/2026/** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం రామ లీల మైదానంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి శ్రీ కొత్తకోట సీతమ్మ దయాకర్ రెడ్డి గార్ల కుటుంబ సభ్యులు కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు ముత్యాలు సమర్పించి స్వామివారి కృపకు పాత్రులు అయినారు

# శ్రీ రాముని కటాక్షంతో ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- ఇన్ముల్ నర్వ గ్రామంలో సీతారాముల కల్యాణోత్సవంలో పాల్గొన్న మజా ఎమ్మెల్యే





**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్27:** కొత్తూర్ మండలం ఇన్ముల్ నర్వ గ్రామంలో వైభవంగా నిర్వహించిన శ్రీ సీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని, స్వామి వారి దివ్య కళ్యాణాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలందరికీ శుభాశీస్సులు అందించారు. కళ్యాణోత్సవ వేడుకల్లో భక్తులతో కలిసి పాల్గొన్న ఆయన, శ్రీరాముని కటాక్షంతో ప్రతి ఇంట సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం భక్తి, ఆనందంతో నిండిన వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ మిట్టు నాయక్, మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, నాయకులు డీలర్ కుమార్, హైమావతి, సాలి, మాజీ ఉప సర్పంచ్ శ్రీరామ్ యాదవ్, సతీష్ గుప్తా, ఇంద్రసేనారెడ్డి, శ్రీను యాదవ్, కుమార్, శ్యాంసుందర్ రెడ్డి, రవి ముదిరాజ్, మల్లేష్‌నాయక్,రమేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువత ధార్మిక విలువలు ఆచరించాలి

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- శ్రీరాముని మహిమాన్విత శోభయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్







**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 27:** హిందువాహిని షాద్ నగర్ ఆధ్వర్యంలో పట్టణంలో భక్తి వైభవంగా నిర్వహిస్తున్న శ్రీరామ శోభ యాత్రలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన శోభయాత్రలో పాల్గొని శ్రీరామునికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భక్తుల నడుమ సాగిన ఈ శోభయాత్ర ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది. జై శ్రీరామ్ నినాదాలతో పట్టణం మార్మోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే ఇలాంటి కార్యక్రమాలు తరతరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. యువత ధార్మిక విలువలను ఆచరించాలని, సమాజంలో సానుకూల వాతావరణం నెలకొల్పడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. ఈ శోభాయాత్రలో విహెచ్పీ నాయకులు బండారి రమేష్, పట్టణ కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, అనిత రఘునాథ్ యాదవ్, పిన్నమోని గోపాల్, ఎస్పీ శివ, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, వెంకట్రాం రెడ్డి, నంద కిషోర్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, రవి యాదవ్, జంగరాజ్, గుండు అశోక్, చెర్క శివ, నడికూడ అశోక్, రాఘవేందర్ గౌడ్, కావలి అశోక్, పిట్టల మల్లేష్, సందీప్ సింగ్, పాండు, సిద్దు యాదవ్, అద్నాన్, కమలేష్ యాదవ్, హనుమంతు, శ్రీకాంత్, రాజశేఖర్, సంజు నాయక్, నందిగామ శ్రీను తదితరులు, హిందువాహిని సభ్యులు, పట్టణ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీరామనవమి వేడుకల్లో హిందూ ముస్లిం భాయి భాయి

- ముస్లిం నాయకులు కదిలారు.శ్రీరామనవమి శుభాకాంక్షలు చెప్పారు
- శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే శంకర్ తో పాటు కాంగ్రెస్ ముస్లిం సోదర నాయకులు
- కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డి



**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 27:** శ్రీరామనవమి శుభ సందర్భాన్ని పురస్కరించుకొని షాద్ నగర్ కాంగ్రెస్ ముస్లిం సోదర నాయకులు ముబారక్ అలీ ఖాన్, సర్వర్ పాషా, సాధిక్ లు జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని శ్రీరామనవమి ఉత్సవ వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డికి, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వంకు, కాంగ్రెస్ నాయకుడు చెంది తిరుపతి రెడ్డికి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులకు శ్రీ రాముని భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో హిందువుల వేడుకలకు ముస్లింలు రారు అనే పద్ధతికి స్వస్తి పలికినట్లయింది. అన్ని మతాలను అన్ని కులాలను సమానంగా గౌరవిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వెంటే ఉంటున్న నాయకులందరూ కూడా అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారు. మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అనే సారాంశం నేడు ప్రస్ఫుటమవుతుంది. ఈ సందర్భంగా శ్రీరామనవమి వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలని, ప్రశాంత వాతావరణంలో నవమి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

- సిఎం రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ
- తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం
- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ









**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)** భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు. భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించు కున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, న్యాయమూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కరాటే పోటీల్లో పాల్గొనిన సిల్వర్ బ్రాంజ్ మెడల్స్ సాధించిన ముప్పనపల్లి విద్యార్థులను అభినందించినారు కేజీబీవీ ఎస్ఓ స్పెషల్ ఆఫీసర్ జె అశ్విని మేడం

- కోచ్ కరాటే మాస్టర్ అట్టం కృష్ణయ్య





**ములుగు జిల్లా(ప్రతినిధి)నమస్తే భారత్**
సూర్య ఫోటోఖాన్ కరాటి అకాడమీ ఆధ్వర్యంలో వెంకటాపురం మండల కేంద్రంలోని కాపీ స్వచ్ఛంద సంస్థ గ్రౌండ్లో ఆదివారం ఇంటర్ జోనల్ కరాటే ఛాంపియన్షిప్ జరిగింది
ఈ కరాటే పోటీలకు కోచ్ కరాటే మాస్టర్ అట్టం కృష్ణయ్య ముప్పనపల్లి కన్నాయిగూడెం స్కూల్ నుండి చదువుతున్న విద్యార్థులు అటెండ్ అయి సిల్వర్ బ్రాంచ్ మెడల్స్ సాధించినారు ప్రస్తుత సమాజంలో బాలికల ఆత్మ రక్షణ కొరకు కరాటే ఎంతో అవసరమని ప్రతి ఒక్కరూ కరాటే కష్టపడి నేర్చుకోవాలని ఉద్దేశించి స్పెషల్ ఆఫీసర్ జె అశ్విని మేడం అని అన్నారు

1)ఎస్ శాలిని-- ఏడవ తరగతి-- సిల్వర్ మోడల్స్
2)ఎం మోతే --8వ తరగతి-- బ్రాంజ్ మోడల్స్
3)ఎం హసీనా-- ఏడవ తరగతి-- బ్రాంచ్ మోడల్స్
4)ఎన్ లాస్య-- ఆరవ తరగతి-- బ్రాంజ్ మోడల్స్
5)పి వర్షిని-- ఎనిమిదవ తరగతి --బ్రాంచ్ మోడల్స్
6)పి అనూష-- ఏడవ తరగతి బ్రాంజ్ మోడల్స్
7)వీ లిఖిత-- ఎనిమిదవ తరగతి -- బ్రాంజ్ మెడల్స్

## వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

- సీట్ బెల్టు హెల్మెట్ తప్పక ధరించాలి
- అతివేగం ప్రమాదకరమనేది గుర్తించాలి
- ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్, అనిల్ కుమార్




**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 27,** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విధిగా సీట్ బెల్టు హెల్మెట్ ధరించాలని శంషాబాద్ ఆర్జీఐఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రమోద్ కుమార్ అనిల్ కుమార్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ పురపాలక పరిధిలో శుక్రవారం కిషన్ గూడా ఫ్లైఓవర్ వద్ద క్యాబ్, ఆటో డ్రైవర్లకు, వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు ప్రమోద్ కుమార్ అనిల్ కుమార్ ను మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు విధిగా హెల్మెట్ సీట్ బెల్టు ధరించాలన్నారు. అతివేగం అనర్థదయకమన్నారు. త్రిబుల్ రైడింగ్, మైనర్లు వాహనాలు నడపకూడదు అన్నారు. అన్నదారులు ప్రతి ఒక్కరు కూడా విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. రోడ్డుపైకి వచ్చిన వాహనదారుడు క్షేమంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు ఇతరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలకు మార్గదర్శకాలు

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- శ్రీరామ భక్తి వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ శ్రేణులు







**నమస్తే భారత్ షాద్ నగర్ మార్చ్ 27:**షాద్ నగర్ పట్టణంలోని పలు దేవాలయాలలో ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి కల్యాణోత్సవాలలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీరాముని దివ్య కటాక్షంతో ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని, సమాజంలో ఐక్యత మరింత బలపడాలని కోరుకున్నారు. పండుగ ఉత్సాహంలో భక్తులతో కలిసిమెలిసి పాల్గొన్న ఆయన, ఆధ్యాత్మిక విలువలు మన జీవితాలను మార్గదర్శనం చేస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి తన లక్ష్యమని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, వేణుగోపాల్, నక్కల వెంకటేష్ గౌడ్, కౌన్సిలర్లు వాణి పాండురంగారెడ్డి, వసంత శ్రీనివాస్, శారద శేఖర్, అశోక్ యాదవ్, గోపాల్, శివ ఎస్పీ, మాజీ కౌన్సిలర్లు నందకిషోర్, చెట్ల నరసింహా, నాయకులు చెట్ల శంకర్, బాలాజీ, శ్రీనాథ్, కావలి అశోక్ యాదవ్, కావలి భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథ్, శశాంఖ్, అంజి, కంది రాఘవేందర్ గౌడ్, బాలు యాదవ్, సందీప్ సింగ్, హనుమంతు, సిద్దు యాదవ్, శ్రీకాంత్, రాజశేఖర్, పేపర్ శివ, సంతోష్, సంజు నాయక్, సతీష్, నవీన్, ప్రవీణ్, శివ నాయక్, వెంకట్ యాదవ్, శ్రీను, తేజ తదితరులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి.. రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం





**నమస్తే భారత్ భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో (మూర్తి)**
గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు లికొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ... భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికిఅభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు. నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు తేతలు పాల్గొన్నారు.

## టేకులపల్లిలో వైభవంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం

-భక్తిశ్రద్ధలతో పాల్గొన్న సర్పంచ్‌లు,మాజీ ఎమ్మెల్యే మరియు రాజకీయ ప్రముఖులు









**నమస్తేభారత్:టేకులపల్లి,మార్చి27**

టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయంతో పాటు మండలవ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.అజయ్ చక్రి,సాయిచక్రి ల వేద మంత్రాలతో సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తుల జయజయధ్వానాలు,వేదమంత్రాల సాక్షిగా కన్నుల పండువగా సాగింది.ఈ ఉత్సవాలను టేకులపల్లి సర్పంచ్ బోడ బాలు నాయక్,గోల్య తండా సర్పంచ్ లకావత్ నాకా నాయక్ తమ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించి,ఉత్సవాలను విజయవంతం చేశారు.ఈ ఆధ్యాత్మిక వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్-హార్సింగ్ నాయక్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కల్యాణ తంతును తిలకించి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం,భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సేవలు అందించారు.కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్-ఉమా దంపతులు కల్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు.భక్తులకు ప్రసాద వితరణలో వారు భాగస్వాములయ్యారు.రామాలయన్ని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఎండ వేడి నుండి ఉపశమనం కలిగించేలా శ్రీ నందిని ట్రేడర్స్ ప్రోప్రైటర్ నరసింహారావు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు.వేసవి కాలం దృష్ట్యా ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో,మానవత్వంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.స్వామివారి దర్శనం కోసం వచ్చిన భక్తులు ఈ చల్లని మజ్జిగను స్వీకరించి,నరసింహారావు సేవా దృక్పథాన్ని కొనియాడారు.భక్తుల సౌకర్యం కోసం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం సంతోషకరమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్,మాజీ రాజా చైర్మన్ లక్కినేని సురేందర్రావు,బిఆర్ఎస్ నాయకులు భూక్యా దల్సింగ్ నాయక్,ఇస్లావత్ లక్ష్మణ్ నాయక్,మాజీ ఎంపీటీసీ జాలది అప్పారావు మరియు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అమ్మపల్లి లో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

భక్తజన సందోహం మధ్య రాములోరి కళ్యాణం
ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





**వార్త పత్రిక , రాజేంద్రనగర్, మార్చి 27,**
మండల పరిధిలోని అమ్మపల్లి ( సీతారామచంద్రస్వామి దేవాలయంలో) శ్రీరామనవమి సందర్భంగా రాములు కళ్యాణ వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని అమ్మపల్లి ( సీతారామస్వామి దేవాలయంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా శ్రీరాముని కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు, గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ విచ్చేసి కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగిన అమ్మపల్లి దేవాలయంలో ప్రతి ఏటా శ్రీరామనవమి సందర్భంగా శ్రీరాముని కళ్యాణ మహోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని పలు గ్రామాల ప్రజలతో పాటు హైదరాబాదులోని పలువురు కళ్యాణ మహోత్సవానికి విచ్చేస్తారని, శ్రీరాముడు పితృ వాక్య పరిపాలపుడని ధర్మసంస్థాపన కోసం శ్రీరాముడు కృషి చేశారని తెలిపారు. తదనంతరం ఆలయ ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాపం.. అన్నామలై అన్ హ్యాపీ మొదటికే మోసం, పోటీకి దూరం



**తమిళనాడు:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సీట్ల పంపకంలో ఎన్డీఏ భాగస్వామి ఏఐఏడీఎంకే పైచేయి సాధించింది. బీజేపీకి ఏ మాత్రం పట్టులేని దక్షిణ ప్రాంత జిల్లాల్లోని నియోజకవర్గాలను కేటాయించడంతో కమలదళం.. తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది. బీజేపీ క్యాంప్ లో అసమ్మతి గళం తలెత్తింది. నాయకులు బహిరంగంగానే విమర్శలు చేయడం మొదలు పెట్టారు. పార్టీకి కేటాయించిన 27 సీట్లలో 17 స్థానాలు దక్షిణ, డెల్టా జిల్లాల్లోనే ఉండటాన్ని తప్పుపడుతున్నారు.
గత స్థానిక, లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబరిచిన చెన్నైలోని 16 నియోజకవర్గాలలో బీజేపీకి మైలాపూర్ సీటు మాత్రమే లభించింది. పెరంబూర్, సైదాపేట్ నియోజకవర్గాలను టీటీవీ దినకరన్ నాయకత్వంలోని ఎంఎంఎంకే కేటాయించింది. మిగిలిన అన్ని స్థానాలను కూడా ఏఐఏడీ తన వద్దే ఉంచుకుంది. ఇది బీజేపీకి పెద్ద ఎదురుదెబ్బగా భావిస్తోన్నారు. పైగా పెరంబూర్ లో టీవీకే చీఫ్ విజయ్ పోటీ చేసే అవకాశాలు లేకపోలేదు. గట్టి పట్టు ఉన్న కోయంబత్తూరులో గతంలో అడిగిన నియోజకవర్గాలు బీజేపీకి దక్కలేదు. దీంతో బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు కే అన్నామలై తెరమీదికి వచ్చారు. ఏఐఏడీఎంకేతో కుదిరిన సీట్ల పంపకాలు, నియోజకవర్గాల కేటాయింపు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానానికి లేఖ రాశారు. అక్కడితో ఆగలేదాయన. ఈ ఎన్నికల్లో పోటీ నుంచి తప్పుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ కేటాయింపును అన్యాయమైన ఒప్పందంగా భావిస్తోన్నారు అన్నామలై. జాతీయ నాయకత్వానికి అసంతృప్తిని తెలిపారు. మిత్రపక్షాల సీట్ల కేటాయింపు తర్వాతే బీజేపీ వాటాను ఖరారు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పోటీ చేయడానికి సుముఖతగా లేరని చెబుతున్నారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో స్వగ్రామమైన కరూర్ జిల్లాలోని అరవకురిచ్చి నుండి పోటీ చేసి డీఎంకే అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అలాగే అన్నాడీఎంకే, బీజేపీ పొత్తు లేని 2024 లోక్‌సభ ఎన్నికల్లో కోయంబత్తూరులో పరాజయం పాలయ్యారు. ఈసారి సింగనల్లూరు లేదా కవుండంపాలెం నియోజకవర్గాలను ఆశించారు. డీఎంకే ఆధీనంలో ఉన్న తిరుప్పూర్ సౌత్ నుండి పోటీ చేయమని బీజేపీ అగ్రనాయకత్వం ఆయనను ఒప్పించింది. ఇది అన్నామలైని మరింత అసహనానికి గురి చేసింది. బీజేపీని బలోపేతం చేయడానికి రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసినా కూడా అధిష్ఠానం పెద్దగా పట్టించుకోవట్లేదనే కోపంతో ఉన్నారని చెబుతున్నారు అన్నాడీఎంకే ప్రస్తుత వదులుకోలేదు.

# దేశంలో పెట్రోల్, గ్యాస్ స్టాక్.. రెండు నెలలే



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న ప్రస్తుత పరస్థితుల్లో ఎల్పీజీ గ్యాస్, పెట్రోలియం ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం తాజాగా కీలక సమాచారాన్ని అందజేసింది. దేశంలో క్రూడా యిల్, పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. ఎల్ఎన్జీ, ఎల్పీజీ సరఫరా నిరంతరంగా కొనసాగుతుందని పెట్రో లియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ శుక్రవారం స్పష్టం చేసింది. తగినన్ని నిల్వలు ఉన్నాయని పేర్కొంది. పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాతా శర్మ ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు. దేశంలో తగినంత క్రూడ్ నిల్వలున్నాయని, రెండు నెలలకు ఇంధన సరఫరా రిజర్వ్ చేశామని తెలిపారు. శుద్ధి కర్మాగారాలు పూర్తి లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయని, దేశీయ ఎల్పీజీ ఉత్పత్తి 20 శాతం పెరిగిందని ఆమె వివరించారు. ఉద్రిక్తతల వల్ల క్రూడ్ ఆయిల్, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సరఫరాకు ఆటంకం ఏర్పడి, అంతర్జాతీయ ధరలు పెరిగాయని గుర్తు చేశారు. దేశీయ సరఫరాలో స్థిరత్వం కోసం పలు ప్రణాళికాబద్ధమైన చర్యలు తీసుకున్నామని సుజాత శర్మ స్పష్టం చేశారు. మధ్యప్రాచ్యంలో జరుగుతున్న సంఘర్షణ కారణంగా దేశీయ సరఫరాలు ప్రభావితం అయ్యాయని పేర్కొన్నారు. క్రూడ్ ధరలు పెరిగాయని, అంతర్జాతీయ మార్కెట్లలో ఇతర ఉత్పత్తుల రేట్లు కూడా అధికం అయ్యాయని అన్నారు. ఈ పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కొనడానికి అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఇప్పటికీ, తమ వద్ద తగినంత క్రూడ్ నిల్వలు ఉన్నాయని, రాబోయే రెండు నెలలకు సరిపడా సరఫరాలు అందుబాటులో ఉన్నాయని సుజాత శర్మ పేర్కొన్నారు. ఎల్పీజీ, పీఎన్జీకి సంబంధించి పరిస్థితి మరింత మెరుగ్గా ఉందని తెలిపారు. ఆయిల్ రిఫైనరీలో 100 శాతం, అంతకంటే ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ఎల్పీజీ దిగుమతులపై 90 శాతం వరకు హోర్ముజ్ జలసంధి ద్వారా ఆధారపడటంతో, ప్రభుత్వం దేశీయ వినియోగదారులకు ప్రాధాన్యతనిచ్చిందని శర్మ వివరించారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా మార్చి 14 నుండి సుమారు 30,000 టన్నుల వాణిజ్య ఎల్పిజి సరఫరా చేశామని, రెస్టారెంట్లు, ధాబాలు, హోటళ్లు, పారిశ్రామిక క్యాంటీన్లు, వలస కార్మికులు, అలాగే స్టీల్, ఆటోమొబైల్, టెక్స్‌టైల్స్, రసాయనాలు, ప్లాస్టిక్స్ వంటి కీలక రంగాలకు ప్రాధాన్యత ఇచ్చామని అన్నారు. వలస కార్మికులకు దాదాపు 30,000 అయిదు కిలోల సిలిండర్లు స్పష్టం చేశారు.

# అన్నాడీఎంకే-బీజేపీ సీట్ల షేరింగ్‌పై అన్నామలై అసంతృప్తి.. పోటీకి దూరంగా ఉండే అవకాశం




**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ-అన్నాడీఎంకే మధ్య సీట్ల పంపకాలపై బీజేపీ రాష్ట్ర శాఖ మాజీ అధ్యక్షుడు కె.అన్నామలై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాల సమాచారం. సీట్ల పంపకాల ఒప్పందంలో భాగంగా బీజేపీకి కేటాయించిన నియోజకవర్గాలపైనా ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ ఢిల్లీలోని పార్టీ అధిష్ఠానానికి లేఖ రాసినట్టు ఆ వర్గాలు తెలిపాయి. బీజేపీ తేలిగ్గా గెలిచే కినితుకడవు నియోజకవర్గంతో సహా పలు నియోజకవర్గాలను అన్నాడీఎంకే కేటాయించలేదని అన్నామలై ఆ లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తోంది. తమిళనాడు ఎన్నికల్లో తాను పోటీ చేసేది లేదని కూడా పార్టీ అధిష్ఠానానికి తెలియజేసినట్టు చెబుతున్నారు. సీట్ల పంపకాల ఒప్పందంపై కినితుకడవు నియోజకవర్గంలో బీజేపీ కార్యకర్తలు గురువారంనాడు నిరసన ప్రదర్శన కూడా నిర్వహించారు.

# అమితాబ్ బచ్చన్ మెచ్చిన ఆఫీసర్.. పోలీసులకు అడ్డంగా దొరికిపోయింది



**మధ్యప్రదేశ్:** మధ్యప్రదేశ్‌లో ఒకప్పుడు టెలివిజన్ షో 'కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)' ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన మహిళా తహశీల్దార్ ఇప్పుడు భారీ అవినీతి కుంభకోణంలో అరెస్ట్ కావడం సంచలనం సృష్టిస్తోంది. వరద సహాయక నిధుల్లో జరిగిన రూ. 2.5 కోట్ల గోల్‌మాల్‌కు సంబంధించి ఆమెను బరోడా పోలీసులు గురు వారం అరెస్ట్ చేశారు. 2021లో బరోడా తహసీల్ పరిధిలో జరిగిన వరద సహాయక నిధుల పంపిణీలు అక్రమాలకు పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు ఉన్నాయి. గ్వాలియర్‌లోని ఆమె ను నివాసం నుంచి పోలీసులు అదుపులోకి తీసుకుని.. కోర్టులో హాజరుపరిచిన అనంతరం శివపురి జైలుకు తరలించారు. వరద సహాయక నిధుల కుంభకోణం2021లో మధ్యప్రదేశ్‌లో సంభవించిన వరదల సమయం లో బాధితులకు అందజేయాల్సిన సహాయక నిధులను తప్పుడు బ్యాంక్ ఖాతాలకు మళ్లించి భారీ ఎత్తున నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు విచారణలో తేలింది. ఈ కుంభకోణం విలువ సుమారు రూ. 2.5 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటివరకు 22 మంది రెవెన్యూ అధికారులు, మరో తహశీల్దార్‌తో సహా పలువురిని అరెస్ట్ చేశారు. మొత్తం 110 మందిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆమె అప్పీళ్లను తిరస్కరించిన న్యాయస్థానాలుఅమితా సింగ్ తోమర్ ఈ కేసు నుంచి తప్పించుకోవడానికి గతం లో హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించి ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. అయితే ఆమె అప్పీళ్లను కోర్టులు తిరస్కరించాయి. అప్పటి నుంచి ఆమె విధులకు గైర్హాజరవుతూ అజ్ఞాతంలో ఉన్నారు. విజయపూర్ తహశీల్దార్‌గా ఉన్న ఆమెను బుధవారం కలెక్టర్ అర్పిత్ వర్మ విధుల్లో నుంచి తొలగించారు. అనంతరం పోలీసులు ఆమె ఆచూకీ కనిపెట్టి గ్వాలియర్‌లో అరెస్ట్ చేశారు. కేబీసీ ద్వారా దేశవ్యాప్త గుర్తింపుఅమితా సింగ్ తోమర్ గతంలో అమితాబ్ బచ్చన్ హోస్ట్ చేసిన 'కౌన్ బనేగా కరోడ్‌పతి(కేబీసీ)' షోలో పాల్గొని రూ. 50 లక్షలు గెలుచుకున్నారు. ఆ సమయంలో ఓ ప్రభుత్వ అధికారిణిగా ఆమె చూపిన ప్రతిభకు దేశవ్యాప్తంగా ప్రశంసలు దక్కాయి. అటువంటి ఆఫీసర్ మారింది.

# అత్తపై వ్యామోహం.. మామకు ఫుల్లుగా బీర్లు తాగించి..



**ఉత్తరప్రదేశ్:** ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఓ దారుణమైన ఘటన చోటుచేసుకుంది. అత్తపై వ్యామోహం పెంచుకున్న ఓ అల్లుడు తన సొంత మేన మామనే కిరాతకంగా హత్య చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అత్తపై మోజు పెంచుకుని మామ తన కోరికకు అడ్డుగా ఉన్నాడని భావించిన ఓ మేనల్లుడు.. మామనే అతి దారుణంగా హతమార్చి, దానిని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేశాడు. కానీ పోలీసుల చాకచక్యం ముందు అతని పాచికలు పారకపోవడంతో కటకటాలపాలయ్యాడు. గుట్టు వీడిందిలా.. ఈ కథ మార్చి 13వ తేదీ రాత్రి రాంపూర్ జిల్లా సైదానగర్ ప్రాంతంలో ప్రారంభమైంది. ఆ రోజు రాత్రి రోడ్డు పక్కన ఓ వ్యక్తి మృతదేహం, దానికి సమీపంలోనే పడి ఉన్న మోటార్ సైకిల్ కనిపించాయి. పైకి చూడటానికి ఇది ఓ సాధారణ రోడ్డు ప్రమాదంలా అనిపించినప్పటికీ.. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు కొన్ని అనుమానాలు కలిగాయి. మృతుడి మెడ, ముఖంపై ఉన్న గాయాలు ప్రమాదంలో తగిలినవి కావని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం తరలించగా.. ఆ వ్యక్తి గొంతు నులిమి చంపబడ్డాడని పోస్టుమార్టం రిపోర్టులో స్పష్టమైంది. దీంతో పోలీసులు ఇది ముమ్మాటికీ హత్యేనని నిర్ధారించుకుని దర్యాప్తును ముమ్మరం చేశారు. హత్య వెనుక అసలు కారణం ఇదే.. పోలీసుల విచారణలో నివ్వెరపోయే నిజాలు బయటపడ్డాయి. ఈ దారుణానికి ఒడిగట్టింది మరెవరో కాదు.. మృతుడికి స్వయానా మేనల్లుడు అయ్యే వీరేంద్ర అని తేలింది. వీరేంద్ర తన అత్తపై (మామ భార్య) వ్యామోహం పెంచుకున్నాడు. ఎలాగైనా ఆమెను దక్కించుకోవాలనే పిచ్చితో ఉన్న వీరేంద్రకు.. తన మామ ఒక పెద్ద అడ్డుగోడలా కనిపించాడు. మామ ప్రాణాలు తీస్తేనే అత్తను సొంతం చేసుకోవచ్చని భావించిన అతను తన స్నేహితుడు జితేంద్ర అలియాస్ ఛోటూతో కలిసి ఈ కిరాతక ప్లాన్ వేశాడు. రక్తసంబంధం కంటే తన అక్రమ సంబంధానికే ప్రాధాన్యత ఇచ్చి మామను మట్టుబెట్టాలని నిర్ణయించుకున్నాడు. సినీ ఫక్కీలో ప్లాన్.. బీర్ తాగించి గొంతు నులిమి.. రాంపూర్ ఏఎస్పీ అనురాగ్ సింగ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. నిందితులు ఈ హత్యను అత్యంత పక్కాగా, సినీ స్టైల్‌లో ప్లాన్ చేశారు. పథకం ప్రకారం వీరేంద్ర తన మామను రాత్రివేళ పొలాల్లోకి తీసుకెళ్లాడు. అక్కడ అతనికి మాటలతో మాయ చేస్తూ విపరీతంగా బీర్లు తాగించాడు. మామ పూర్తిగా మద్యం మత్తులోకి వెళ్లి, తనను తాను కాపాడుకోలేని స్థితికి చేరుకున్నాక.. వీరేంద్ర తన స్నేహితుడితో కలిసి దాడి చేశాడు. తన వద్ద ఉన్న మఫ్లర్‌ను మామ మెడకు చుట్టి గట్టిగా లాగి ప్రాణాలు తీశాడు. మామ కళ్లముందే గాలి ఆడక కొట్టుకుంటున్నా కనికరం లేకుండా హతమార్చాడు.
రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం.. హత్య చేసిన తర్వాత పోలీసుల నుంచి తప్పించుకోవడానికి నిందితులు మరో తెలివైన ప్లాన్ వేశారు. చనిపోయిన వ్యక్తి మృతదేహాన్ని మోటార్ సైకిల్‌పై కూర్చోబెట్టి, రోడ్డు పక్కకు తీసుకెళ్లారు. అక్కడ బైక్, మృతదేహాన్ని ఒక పద్ధతి ప్రకారం పడేసి.. అది చూసేవారికి బైక్ స్కిడ్ అయ్యి ప్రమాదం జరిగినట్లుగా భ్రమ కలిగించేలా సీన్ క్రియేట్ చేశారు. సాక్ష్యాలను మాయం చేసి, తాము ఏమీ ఎరుగనట్లు అక్కడి నుంచి పరారయ్యారు.

# అద్భుతం నుదుటిన సూర్య తిలకం, బాలరాముడికి భానుడి వందనం



**అయోధ్య:** అయోధ్య గడ్డపై బాలరాముడు కొలువుదీరిన వేళ, నేడు శ్రీరామనవమి పర్వదినాన మరోసారి అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. కోట్లాది మంది భక్తుల కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసిన ఆ 'సూర్య తిలక' ఘట్టం భక్తజనాన్ని పరవశింపజేసింది. మధ్యాహ్నం సరిగ్గా అభిజిత్ లగ్నంలో, సూర్యభగవానుడు తన కిరణాలతో తన వంశ అంకురమైన రామ్‌లల్లా పాదాలను కాక, నేరుగా నుదుటిని తాకుతూ 'దివ్య తిలకాన్ని' దిద్దారు. ఈ అద్భుత దృశ్యాన్ని చూసిన భక్తులు 'జై శ్రీరామ్' నినాదాలతో అయోధ్యాపురిని మారుమోగించారు. ఆధునిక విజ్ఞాన శాస్త్రం, ప్రాచీన ఆధ్యాత్మిక సంప్రదాయం మేళవించిన ఈ అద్భుత ప్రక్రియలో భాగంగా.. సరిగ్గా మధ్యాహ్నం వేళ సూర్యకిరణాలు ఆలయ శిఖరం నుంచి దర్పణాల ద్వారా ప్రయాణించి బాలరాముడి విగ్రహం నుదుటిపై కేంద్రీకృతమయ్యాయి. సుమారు కొన్ని నిమిషాల పాటు రామ్ లల్లా ఫాలభాగం సూర్యతేజస్సుతో ధగధగలాడిపోయింది. ఈ అద్భుత వేడుకను ప్రధాని నరేంద్ర మోడీ వీక్షించి, భక్తిపారవశ్యంలో మునిగి పోయారు. రామ్‌లల్లాకు ప్రార్థనలు సమర్పిస్తూ, ఈ ఘట్టం ప్రతి భారతీయుడికి గర్వకారణమని ఆయన అభివర్ణించారు. అబ్బురపరిచే సాంకేతికత: గేర్ టీత్ మెకానిజంఈ సూర్య తిలక ఘట్టం వెనుక భారతీయ శాస్త్రవేత్తల అద్భుత మేధస్సు దాగి ఉంది. గడియారంలోని ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే 'గేర్ టీత్ మెకానిజం' తరహా పరిజ్ఞానాన్ని ఇక్కడ వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే అద్దం 365 రోజులూ స్వల్పంగా కదులుతూ ఉంటుంది. ఇందుకోసం ప్రత్యేక పరికరాలను అమర్చారు. ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని అత్యంత కచ్చితత్వంతో గణించి, సరిగ్గా ఆ రోజున సూర్యకిరణాలు రామ్‌లల్లా నుదుటిపై పడేలా ఈ వ్యవస్థను రూపొందించారు. ఈ వేడుక దైవిక ఆశీర్వాదాలకు చాటిచెప్పింది.

# ఇంధన సమస్యల పర్యవేక్షణకు కేంద్ర మంత్రులతో కమిటీ



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో యుద్ధంతో దేశంలో గ్యాస్, క్రూడ్ ఆయిల్ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కేంద్ర మంత్రులతో ఒక కమిటీని ఏర్పాటు చేసింది. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ ఈ కమిటీకి నేతృత్వం వహిస్తారు. కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇందులో సభ్యులుగా ఉంటారు. మరోవైపు సామాన్య, మధ్యతరగతి ప్రజలపై ఎలాంటి భారం పడకుండా పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాలను కేంద్రం తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 నుంచి రూ. 3కు తగ్గించింది. లీటరుకు రూ. 10గా ఉన్న డీజిల్ ఎక్సైజ్ సుంకాన్ని పూర్తిగా రద్దు చేసింది. హోర్ముజ్ జలసంధి మూసివేత భయాలు, మధ్యప్రాచ్య దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధంతో అంతర్జాతీయంగా చమురు సరఫరాకు అవాంతరాలు తలెత్తుతున్నాయి. పెరిగిన దిగుమతి వ్యయాన్ని తట్టుకుని చమురు సంస్థల రికవరీకి తాజాగా కేంద్రం తీసుకున్న చర్య ఉపయోగపడుతుంది. మరోవైపు, దేశవ్యాప్తంగా రిటైల్ ఔట్‌లెట్స్ యథాప్రకారం పనిచేస్తున్నాయని, అన్ని పేర్కొంది.

# సంచలన తీర్పు.. పెళ్లైన పురుషుడు సహజీవనం చేయటం తప్పు కాదు..



**అలహాబాద్:** అలహాబాద్ కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. పరస్పర అంగీకారంతో పెళ్లైన పురుషుడు, వయోజనురాలైన (మేజర్) మహిళతో సహజీవనం చేయటం తప్పుకాదని, సదరు పురుషుడిపై చట్టపరంగా చర్యలు తీసుకోవటం కుదరదని కోర్టు తేల్చి చెప్పింది. పౌరుల హక్కులను పరిరక్షించేందుకు తాము తీసుకునే చర్యలు సామాజిక అభిప్రాయం లేదా నైతికతకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఉత్తర ప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌కు చెందిన ఓ పెళ్లైన పురుషుడు, పెళ్లి కాని అమ్మాయి సహజీవనం చేస్తున్నారు. యువతి తల్లి ఆ జంటపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు వారిపై కేసు ఫైల్ చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కేసును కొట్టి వేయాలంటూ జంట అలహాబాద్ కోర్టును ఆశ్రయించింది. కోర్టులో క్రిమినల్ రిట్ పిటిషన్ వేసింది. జంట వేసిన రిట్ పిటిషన్‌పై కోర్టు తాజాగా విచారణ జరిపింది. జంటకు మద్దతుగా తీర్పును వెలువరించింది. నైతికత వేరు చట్టం వేరని కోర్టు పేర్కొంది. జంటను అరెస్ట్ చేయవద్దని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. యువతి కుటుంబసభ్యుల నుంచి జంటకు ఎలాంటి హానీ కలుగకుండా చూసుకోవాలని కూడా ఆదేశించింది. జంట ఇంటికి వెళ్ల వద్దని యువతి కుటుంబసభ్యులకు సూచించింది.

# దివ్యాంగుల ప్రతిభకు పట్టం: రూ. 5 లక్షలు గెలుచుకునే ఛాన్స్.. అప్లై చేసుకోండిలా




**న్యూఢిల్లీ:** యూత్4జాబ్స్ ఫౌండేషన్‌కు చెందిన 'నాట్ జస్ట్‌ఆర్ట్' విభాగం, అదానీ గ్రీన్‌ఎక్స్ టాక్స్‌తో కలిసి ప్రతిష్టాత్మకమైన "గ్లోబల్ ఎబిలిటీ ఫోటోగ్రఫీ ఛాలెంజ్ 2026" ఐదో ఎడిషన్‌ను అధికారికంగా ప్రారంభించింది. దివ్యాంగుల్లో దాగి ఉన్న అసాధారణమైన ఫోటోగ్రఫీ నైపుణ్యాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ పోటీ ప్రధాన లక్ష్యం. విభిన్న ప్రతిభావంతులు తమ వ్యక్తిగత దృక్పథాలను, జీవితానుభవాలను కెమెరా కంటి ద్వారా ఆవిష్కరించేందుకు ఇది ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోంది. ఈ పోటీలో పాల్గొనడానికి ఎటువంటి ప్రవేశ రుసుము లేదు, ఇది పూర్తిగా ఉచితం. అంతర్జాతీయ గుర్తింపు, గత విజయాలుఈ ఫోటోగ్రఫీ ఛాలెంజ్ గత నాలుగు ఎడిషన్లలో అద్భుతమైన స్పందనను మూటగట్టుకుంది. ఇప్పటివరకు 30కి పైగా దేశాల నుంచి సుమారు 50,000 మంది ఫోటోగ్రాఫర్‌లు ఈ వేదికపై తమ ప్రతిభను చాటుకున్నారు. దాదాపు 8 మిలియన్ల మందికి ఈ కార్యక్రమం చేరింది. గతంలో ఈ పోటీల్లో ఎంపికైన ఉత్తమ చిత్రాలను జపాన్, దుబాయ్ వంటి అంతర్జాతీయ నగరాల్లో ప్రదర్శించడం విశేషం. ఈ ఏడాది కూడా ఔత్సాహిక, ప్రొఫెషనల్ దివ్యాంగ ఫోటోగ్రాఫర్లు తమ సృజనాత్మక కథనాలను ప్రపంచానికి తెలియజేయడానికి ఆహ్వానితులుగా ఉన్నారు. నిర్వాహకుల సందేశంయూత్4జాబ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు, సీఈవో మీరా షెనాయ్ మాట్లాడుతూ.. సరైన తెలిపారు.

# మంత్రి వీడియో వైరల్.. 'మహా' రాజకీయాల్లో దుమారం



**మహారాష్ట్ర:** రాజకీయాల్లో తీవ్ర కలకలం రేగింది. ఎన్సీపీ నేత, ఆహార, ఔషధ నియంత్రణ శాఖ మంత్రి నరహరి జిర్వాల్ తన అధికారిక నివాసంలో ఓ మహిళా ట్రాన్స్‌జెండర్‌తో అభ్యంతరకరంగా ప్రవర్తించిన ఓ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఈ వీడియోపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది అశ్లీలమైన, అనైతిక ప్రవర్తన అని ఆరోపించింది. సదరు మంత్రి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది. అయితే.. ఈ ఆరోపణలను జిర్వాల్ తీవ్రంగా ఖండించారు. కొందరు వ్యక్తులు కావాలనే వీడియోను మార్ఫింగ్ చేసి, తనను బ్లాక్‌మెయిల్ చేసేందుకు కుట్ర పన్నుతున్నారని చెప్పారు. ఆ వీడియోలోని వ్యక్తి తనకు ఐదేళ్లుగా తెలుసని ఆయన స్పష్టం చేశారు. ఈ వీడియోపై నరహరి సోదరుడు ఎన్సీపీ నేత రవి యాదవ్ మాట్లాడుతూ.. ట్రాన్స్‌జెండర్ వెనుక పలువురు కీలక నేతలున్నారన్నారు. ట్రాన్స్‌జెండర్ కోటాలో ఎమ్మెల్సీ సహా పలు కీలక పదవులు పొందేందుకే ఈ రకంగా కుట్రలు చేస్తున్నారని చెప్పుకొచ్చారు. నరహరినే కాదు.. గతంలో తననూ ఇదే తరహాలో ఓ ట్రాన్స్‌జెండర్ బెదిరించారని గుర్తుచేశారు రవి. ఇక.. ఎన్సీపీ నేత అమోల్ మిత్కరి మాత్రం ఈ వీడియోను పూర్తి రాజకీయ కుట్రగా అభివర్ణించారు. 'ఈ వీడియో చాలా పాతది. అసెంబ్లీ సెషన్ చేస్తున్నారు.

# అయ్యో పాపం.. వివాహానికి వెళ్లి ప్రాణాలు కోల్పోయారు..



**కర్నూలు:** జిల్లాలో ఘోర విషాద సంఘటన చోటు చేసుకుంది. తుంగభద్ర నదిలో స్నానాలకు దిగి నలుగురు మృతిచెందారు. కర్ణాటక రాష్ట్రం కుల్డీ గ్రామానికి చెందిన 15 మంది కర్నూలు జిల్లా కందుకూరుకు వచ్చారు. ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు వారంతా గ్రామానికి చేరుకున్నారు. పెళ్లి అనంతరం సరదాగా గడిపేందుకు కోసిగి మండలం ఆర్డీఎస్ ఆనకట్ట వద్దకు వారంతా వెళ్లారు. స్నానం చేసేందుకు 15 మందీ తుంగభద్ర నది లోకి దిగారు.అయితే, లోతు ఎక్కువగా ఉండడం, ఈత రాకపో వడంతో పలువురు నదిలో కొట్టుకుపోయారు. అదృష్టవశాత్తూ కొంతమంది ప్రాణాలు రక్షించుకోగా.. ఈత రాక మునిగిపోయి నలుగురు ప్రాణాలు కోల్పో యారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు ఉన్నారు. వారిని ఉమావతి, రత్న మ్మ, మాంతేశ్, శివానంద్‌గా పోలీసులు గుర్తించారు.

# దారుణం.. వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని రోకలి బండతో..

**అనంతపురం:** కల్యాణదుర్గం మండలం పాతచెరువు గ్రామంలో దారుణ ఘటన వెలుగు చూసింది. వివాహేతర సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్తను అతి కిరాతకంగా హత్య చేసింది ఓ భార్య. ఏకంగా ఇంట్లోనే పూడ్చిపెట్టి పోలీసులకే షాక్ ఇచ్చింది. హత్య గురించి బయట చెప్తే చంపేస్తానంటూ పిల్లలనూ బెదిరించింది. ఎప్పటికైనా విషయం బయటపడుతుందన్న భయంతో నేరుగా పోలీస్ స్టేషన్‌కి వెళ్లి లొంగిపోయింది. ఈ ఘటన జిల్లాలో ఇప్పుడు సంచలనంగా మారింది.

అసలేం జరిగిందంటే..కల్యాణదుర్గం మండలం పాతచెరువుకి చెందిన ఓ వ్యక్తికి కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది. కొంతకాలం పాటు వారి కాపురం అన్యోన్యంగా సాగింది. వారికి కుమారుడు, కుమార్తె జన్మించారు. అయితే, సదరు మహిళకు గ్రామానికి చెందిన మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది.




దీంతో వారి మధ్య విబేధాలు తలెత్తాయి. ఈ విషయంపై తరచూ గొడవలు జరిగేవి. తాజాగా వారి మధ్య మళ్లీ వివాదం చెలరేగింది. ఇక భర్తను ఎలాగైనా అడ్డు తప్పించుకోవాలని ఆమె భావించింది. కఠిన నిర్ణయ తీసుకుంది. అతను నిద్రపోయిన సమయంలో రోకలిబండతో కొట్టి హత్య చేసింది. హత్య చేసిన సమయంలో పిల్లలనూ బెదిరించింది.విషయం బయటపెడితే ఇదే గతి పడుతుందని భయభ్రాంతులకు గురి చేసింది. అనంతరం ఇంటి ఆవరణలోనే భర్త శవాన్ని పాతిపెట్టింది.

# 1,01,001 బియ్యపు గింజలపై "రామ" నామం

**అమరావతి, మార్చి 27:** భారత దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా భక్తి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో శ్రీరా మాలయాలు భక్తులతో కిటకిటలాడు తున్నాయి. ఈ క్రమం లోనే "ఆంధ్ర భద్రాద్రి"గా ప్రసిద్ధి చెందిన గొల్లలవ మామిడాడ శ్రీ కోదండ రామచంద్రమూర్తి ఆలయంలో దివ్య కళ్యాణ మహోత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 16వ పర్యాయం 1,01,001 బియ్యపు గింజలపై రామనామ లిఖిత తలంబ్రాలు.. కళ్యాణ కొబ్బరికాయలు ప్రత్యేకంగా సిద్ధం చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. రావ నామ లిఖిత యజ్ఞం..ఈ మహోత్సవంలో రామ నామ లిఖిత యజ్ఞం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మొత్తం లక్ష వెయ్యి ఒకటి (1,01, 001) బియ్యపు గింజలపై "రామ" అనే పవిత్ర నామాన్ని ఎటువంటి సూక్ష్మ పరికరాలు ఉపయోగించకుండా, కేవలం మార్కర్ పెన్నుతోనే రాయడం విశేషంగా మారింది. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో లిఖించడం ఈ యజ్ఞానికి మరింత ప్రత్యేకతను తెచ్చింది. ఒక్కో



గింజపై స్పష్టంగా అక్షరాలు రాయడం ఎంత కష్టమైన పనో తెలిసినా, భక్తితో ఈ కార్యాన్ని పూర్తి చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ అపూర్వ కృషిని కాకినాడ జిల్లా పెద్దపూడి మండలం గొల్లలమామిడాడ గ్రామానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, వ్యాయామ దర్శకుడు నిర్వహించారు. తన భక్తి, ఏకాగ్రత, పట్టుదలతో ఈ యజ్ఞాన్ని విజయవంతంగా పూర్తి చేశానని ఆయన తెలిపారు. ఇది కేవలం కళ కాదు, శ్రీరాముడిపై తన అచంచల భక్తిని వ్యక్తపరచే మార్గమని కూడా పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం పరమ పవిత్రమైన రోజున ఈ రామనామ లిఖిత యజ్ఞం ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. ఆ రోజు నుంచి ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం పూజల అనంతరం బియ్యపు గింజలపై "రామ" నామాన్ని రాయడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం కూడా అదే విధంగా ప్రారంభమై, ఎటువంటి అంతరాయం లేకుండా 16వ సారి విజయవంతంగా పూర్తయ్యిందని యువ రాజారెడ్డి తెలిపారు. శ్రీరామ కల్యాణానికి ఈ రామనామ తలంబ్రాలు ప్రత్యేకంగా వినియోగించనున్నారు. ఈ తలంబ్రాలు స్వీకరించడం ద్వారా భక్తులకు శుభం, ఐశ్వర్యం కలుగుతాయని విశ్వాసం ఉంది. అలాగే కళ్యాణ కొబ్బరికాయలను కూడా రామనా మంతో అలంకరించి సిద్ధం చేయడం ఆలయ ప్రత్యేకతగా నిలుస్తోంది. రామనామాన్ని ఒక్కసారి జపించినా పుణ్యం లభిస్తుందని విశ్వాసం. అలాంటిది లక్షకు పైగా గింజలపై రాయడం ద్వారా అపారమైన ఆధ్యాత్మిక శక్తి సృష్టించబడుతుందని భక్తులు నమ్ముతున్నారు. ఈ కార్యక్రమం ద్వారా భక్తుల్లో భక్తి భావం మరింత పెరుగుతూ, ఆలయానికి విశేష గుర్తింపు తీసుకొస్తోంది.గొల్లలమామిడాడలో జరుగుతున్న ఈ రామనామ యజ్ఞం సంవత్స రానికి సంవత్సరం మరింత ప్రాచుర్యం పొందుతోంది.

# ఏపీ, తెలంగాణాకు కార్మికులకు గండంగా ఇరాన్ ఇజ్రాయెల్ యుద్ధం

**అమరావతి, మార్చి 27:** ఇరాన్ ఇజ్రాయిల్ మధ్య కొనసాగుతున్న యుద్ధం కారణంగా పశ్చిమాసియా దేశాలలో అనిశ్చితి నెలకొంది. ఇంధన ధరల పెరుగుదల, గ్యాస్, సిఎన్జి కొరత చిన్న మరియు భారీ పరిశ్రమలు అన్నింటిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఆయిల్ ధరల పెరుగుదల నేపథ్య ంలో అనేక పరిశ్రమలు ఇబ్బంది పడుతుంటే, గ్యాస్, సిఎన్జి కొరతతో సామాన్య కార్మికులు సైతం కష్టాలను అనుభవించక తప్పడంలేదు. ప్రస్తుతం ఆయిల్ మరియు గ్యాస్ ఆధారిత పరిశ్ర మలు మూతపడుతున్న పరిస్థితి కనిపిస్తుంది.మూత పడుతున్న చిన్న, కుటీర పరిశ్రమలుఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో ఇప్పటికే హోటల్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్, బేకరీలు మూతపడుతున్నాయి. ఇండస్ట్రీకి సంబంధించిన అన్ని వ్యాపారాల మీద గ్యాస్ కొరత పిడుగు లా గా పడింది. దీని కారణంగా కార్మికులకు పని ఇవ్వలేమని ఫుడ్ ఇండస్ట్రీలో ఉన్న చిన్న, కుటీర పరిశ్రమలు కార్మికుల పనిని తగ్గిస్తున్నాయి.



వందల సంఖ్యలో చిన్న పరిశ్రమలు మూతఅంతేకాదు మౌలిక వసతులను కల్పించేందుకు, ప్రాజెక్టులు, రోడ్లు నిర్మించేందుకు పెద్ద పనులు చేసే కంపెనీలపైన ఐదు శాతం నుంచి 6 శాతం అదనపు భారం ఉంటుందని కొందరు అంచనా వేస్తున్నారు. అయితే ఎక్కువగాడీజిల్ కొనుగోలు చేసే వారికి 20శాతం వరకు అదనపు భారం పడిందని చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ లో అనేక ప్రాంతాలలో వందల సంఖ్యలో ఫుడ్ ఇండస్ట్రీ కి సంబంధించిన చిన్న పరిశ్రమలు మూతపడ్డాయి.కార్మిక లోకం కష్టాలుగ్యాస్ కొరతతో వీటి మనుగడ ప్రశ్నార్థకంగా మారడంతో కార్మికుల పరిస్థితి గందరగోళంగా మారింది.మరోవైపు గ్యాస్ కొరత, అధిక ధరలు వెరసి షాపులు నిర్వహించడం కష్టంగా మారింది. ప్రతిరోజు గ్యాస్ సిలిండర్లు అవసరం ఉన్న వ్యాపారులు వారానికి ఒకటి కూడా దొరకకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ఈ కారణంగా కార్మికులను కూడా తగ్గించుకున్న పరిస్థితి ఉంది. దీంతో కార్మిక లోకం పని లేక తినడానికి తిండి లేక నానా కష్టాలు పడవలసి వస్తుంది.తెలుగు రాష్ట్రాల్లో సామాన్యులపై యుద్ధ ప్రభావంబ్యాంకుల్లో రుణాలు, ప్రైవేట్ అప్పులతో ఇబ్బంది పడే కార్మికుల బ్రతుకు భారంగా మారుతుంది. కుటీర పరిశ్రమలపైన యుద్ధప్రభావం తీవ్రంగా ఉండడంతో దాని ప్రభావం సామాన్య ప్రజల జీవితాన్ని ఆగం చేస్తుంది. మరోవైపు ఎఅస్త్ర ఆటోలు, క్యాబ్ లు కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో డ్రైవర్ల బ్రతుకు భారంగా మారుతుంది.

# త్వరలోనే విజయవాడ, అనంతపురంలో తలసేమియా సెంటర్లు: నారా భువనేశ్వరి



**చిత్తూరు, మార్చి 27:** కుప్పం నియోజకవర్గంలో ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరిపర్యటన కొనసాగుతోంది. ఈరోజు(శుక్రవారం) కుప్పం టీటీడీ కల్యాణ మండపంలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'స్వయం ఉపాధికి చేయూత' కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 40 మంది మహి ళలకు కుట్టు మిషన్లు, 30 మందికి తోపుడు బండ్లు, పలువురికి వినికిడి మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలను భువనేశ్వరి వివరించారు.ప్రజాసేవే పరమావధిగా ఎన్టీఆర్ పనిచేశారని భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ స్థాపించి 29 సంవత్సరాలు పూర్తయిందన్నారు. చంద్రబాబు రాజకీయాల్లో బిజీగా ఉండటం వల్ల ట్రస్ట్ బాధ్యతలు తనకు అప్పగించారని అన్నారు. చంద్రబాబు అందించిన స్ఫూర్తితో ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళుతున్నామన్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులకు తమ వంతు సాయం చెప్పారు.

# రఘురామపై దాడి యత్నం..సొంత అడ్డాలోనే రాడ్లు, మేకులతో..



**అమరావతి, మార్చి 27:** ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురావ ుకృష్ణంరాజు ఇవాళ ఓ దాడి నుంచి తృటిలో తప్పించుకున్నాడు. తన సొంత నియోజకవర్గం ఉండి పరిధిలో ఉన్న ఓ రామాలయానికి వెళ్లి సందర్భంగా ఈ దాడి జరిగింది. రఘురామతో పాటు ఉన్న కూటమి నేతలకూ, స్థానికులకూ మధ్య జరిగిన వాగ్వాదం దాడుల వరకూ వెళ్లడంతో ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. దీంతో పోలీసులు అప్రమత్తమై పలువురిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.ఉండి నియోజకవర్గంలో పరిధిలోకి వచ్చే ఆకివీడు పట్టణం పెదపేట రామాలయానికి వెళ్లిన డిప్యూటీ స్పీకర్ రఘురామను ఓ వర్గం అడ్డుకుంది. రామాలయానికి ఆయన వాహనాలు వెళ్లకుండా అడ్డుకోవడంతో రోడ్డుపైనే అవి నిలిచి పోయాయి. దీంతో రఘురామ కారు దిగి అక్కడికి వెళ్లారు. ఈ రామాలయం విష యంలో కొంతకాలంగా వివాదం నెలకొనడంతో రఘురామను స్థానికులు అడ్డుకున్నట్లు తెలుస్తోంది. అయితే వాగ్వాదం కాస్తా దాడుల వరకూ వెళ్లడంతో రాడ్లు, మేకులతో కొందరు ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు సమాచారం. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు, స్థానికులు, ఆయన అనుచరులు అక్కడి నుంచి రఘురామను పంపేశారు. అనంతరం రఘురామపై దాడిని అడ్డుకున్న కూటమి నేతలపై దాడి చేశారు. కూటమి నాయ కులపై రాడ్లతో ఓ వర్గం నేతలు దాడి చేయ డంతో వారు ఆస్పత్రి పాలయ్యారు. వీరిని అనంతరం ఆస్పత్రికి వెళ్లి రఘురామ పరా మర్శించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కొంతకా లంగా ఈ రామాలయం విషయంలో స్థాని కులతో రఘురామ గొడవ పడుతున్నారు.

# వ్యాపారవేత్తలుగా వడ్డెర్లు... ఇదే సీఎం సంకల్పం: మంత్రి సవిత



**అమరావతి, మార్చి 27:** నూతన వడ్డెర సొసైటీల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని మంత్రి సవిత తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభు త్వమని స్పష్టం చేశారు. వడ్డెర్లకు ఇచ్చిన హామీలను మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారన్నారు. వడ్డెర్ల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని.. వారిని వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం సంకల్పించారని మంత్రి సవిత వెల్లడించారు.

కూటమితోనే వడ్డెర్లకు ఆర్థిక, సామాజిక గుర్తింపు అని మంత్రి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం కేటాయింపు చేయనున్నట్లు తెలిపారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్ర పండుగగా వడ్డె ఓబన్న జయంతిని నిర్వహిస్తున్నట్లు మంత్రి సవిత పేర్కొన్నారు.


మైనింగ్ లీజుల్లో రిజర్వేషన్ల కేటాయింపు, 50 శాతం సీనరేజీ మినహాయింపు చర్యలపై వడ్డెర కులస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితకు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఈశ్వరరావు, డైరెక్టర్లు ధన్యవాదాలు తెలిపారు. అలాగే సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ చిత్రపటాలకు వడ్డెర్లు పాలాభిషేకం చేశారు.

# వంట గ్యాస్ కొరత వేళ కేంద్రం బిగ్ రిలీఫ్, తాజా ఆదేశాలు



**అమరావతి, మార్చి 27:** కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. వంట గ్యాస్ కొరత వేళ రిలీఫ్ ఇచ్చేలా కార్యాచరణ అమలు చేస్తోంది. పెట్రో ఉత్పత్తుల పై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించింది. దీని ద్వారా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉంది. అదే విధంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని ఈ రోజు సాయంత్రం సమావేశం అవుతున్నారు. గ్యాస్ సరఫరా తో పాటుగా ధరల పైన పన్నుల అంశం పైనా చర్చించే ఛాన్స్ ఉంది. ఇక.. గ్యాస్ సరఫరా లేక హోటల్స్ మూతబడుతున్న వేళ కేంద్ర తాజా నిర్ణయం ఉపశమనంగా మారనుంది.వంట గ్యాస్ సరఫరా మెరుగుదల కోసం కేంద్రం వరుస చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగా గ్యాస్ కొరత కారణంగా ఇబ్బందులు పడుతున్న పారిశ్రామిక రంగానికి ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. స్టీల్, ఆటోమొబైల్ వంటి కీలక రంగాల అవసరాలు తీర్చేలా రాష్ట్రాలకు కమర్షియల్ ఎల్పీజీ సరఫరాను మరో 20 శాతం కేంద్రం పెంచింది. ఈ నిర్ణయంతో మొత్తం కమర్షియల్ ఎల్పీజీ కేటాయింపులు 70 శాతానికి చేరుకున్నాయి. ఈ మేరకు అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులకు పెట్రోలియం శాఖ లేఖ రాసింది. రాష్ట్రాలకు ప్రస్తుతం 50 శాతంగా ఉన్న కమర్షియల్ ఎల్పీజీ కోటాను మరో 20 శాతం కేంద్రం పెంచింది. అందులో భాగంగా ప్రీ క్రైసిస్ కోటా కింద రాష్ట్రాలకు కేటాయించిన 40 శాతాన్ని మరో 10 శాతం పెంచింది. కాగా.. అనేక రంగాలు వంట గ్యాస్ కొరత కారణంగా తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో హోటళ్ల పరిశ్రమ దెబ్బ తింది.కేంద్రం తాజా నిర్ణయంతోకాగా, ఇంటికి సరఫరా చేసే గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు లేవని ప్రభుత్వం చెబుతున్నా.. పలు ప్రాంతాల్లో గ్యాస్ సరఫరా సమస్యగా మారుతోంది. బుకింగ్ కోసం ఆయిల్ కంపెనీలు కొత్త గడువు నిర్దేశించాయి. సరఫరాలో మాత్రం జాప్యం చేస్తున్నాయి. ఫలితంగా వినియోగదారుల్లో ఆందోళన పెరిగిపోతుంది. గ్యాస్ ఏజెన్సీల వద్దకు సిలిండర్లతో వెళ్తున్నారు. గ్యాస్ రీఫిల్ బుకింగ్ గడువు విషయంలో కంపెనీలు సాఫ్ట్ వేర్ లోనూ మార్పులు చేసాయి. బీపీసీఎల్, హెచ్పీసీఎల్ పంపిణీలో కొంత వరకు మెరుగ్గా ఉన్నా.. ఇండియాన్ ఆయిల్ కార్పొరేషన్ వంట గ్యాస్ సరఫరాలో మాత్రం తీవ్ర జాప్యం జరుగుతోంది. ఇదే సమయంలో హోటల్ పరిశ్రమ పలు ప్రాంతాల్లో నిలిచి పోయింది. తమకు గ్యాస్ సరఫరా పెంచాలని హోటల్ యజమానులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇక, ఇప్పుడు కేంద్రం కమర్షియల్ ఉత్పత్తి పెంచటంతో.. కొంత మేర ఉపశమనం దక్కే అవకాశం కనిపిస్తోంది.

# రాములవారి సేవలో శ్రీవారి సేవకులు, అరుదైన ఘట్టం కన్నుల పండువగా



**తిరుమల:** శ్రీరామ నవమి వేళ తిరుమలలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతున్నాయి. అటు వరుస సెలవులతో భక్తుల రద్దీ పెరిగింది. రద్దీకి అనుగుణంగా టీటీడీ చర్యలు తీసుకుంటోంది. కాగా, శ్రీరామనవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం తిరుమలలోని శ్రీ సీతా లక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్ర స్వామి ఉత్సవమూర్తులకు పుణ్యస్నానం, స్నపన తిరుమంజనం నిర్వహించారు. శ్రీవారి ఆలయం లోని రంగనాయకుల మండపంలోని ప్రత్యేక వేదికపై దేవేరులు ఆశీనులయ్యారు.

కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం ఉదయం ధ్వజారోహణంతో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమ య్యాయి. ఉదయం 9.30 నుండి 10.15 గంటల మధ్య వృషభ ఘట్టం నిర్వహించారు.

# వీళ్లా ఆలయ అధికారులు.. శ్రీరామనవమి నాడే "అశ్లీల నృత్యాల" బాగోతం

**నెల్లూరు:** దేశవ్యాప్తంగా శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా భక్తి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల్లో శ్రీరామాలయాలు భక్తులతో కిటకిట లాడుతున్నాయి. ఇలాంటి పవిత్ర సమయ ంలో చోటుచేసుకున్న ఒక ఘటన ఏపీలో తీవ్ర చర్చకు దారి తీసింది. భక్తి, ఆచారాలు ప్రధానంగా ఉండాల్సిన వేళ, ఒక దేవస్థానం చైర్మన్‌కు సంబం ధించిన వివాదాస్పద వీడియో బయటకు రావడం సంచలనంగా మారింది.నెల్లూరు జిల్లాలో ఘటన... వైరల్ వీడియో కలకలంనె ల్లూరు జిల్లా పరిధిలోని చిల్లకూరు మండలం తమ్మిపట్నం వద్ద ఉన్న కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్ కోట సతీష్ యాదవ్‌కు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోలో ఆయనతో పాటు మరికొందరు వ్యక్తులు ఓ మహిళతో కలిసి గెస్ట్ హౌస్‌లో అసభ్యంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. బట్టలు విప్పి డ్యాన్స్ చేయడం, అశ్లీలంగా ప్రవర్తించడం వంటి దృశ్యాలు ఉన్నాయని నెటిజన్లు చెబుతున్నారు.



ఈ ఘటనలో ముత్యాలమ్మ కనుపూరు దేవస్థానం మాజీ బోర్డు సభ్యుడు శివ కుమార్, అలాగే దువ్వూరు వినయ్ రెడ్డి వంటి వ్యక్తుల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. వీరంతా కలిసి గానా బజానా చేస్తూ, అసభ్యంగా ప్రవర్తించడం పట్ల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారం బయటకు రావడంతో, ఇది కేవలం వ్యక్తిగత వ్యవహారం కాకుండా దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసే ఘటనగా భావిస్తున్నారు. ఈ ఘటనలో పేర్లు వినిపిస్తున్న వ్యక్తులు ుశ్రీబస్త్రబ చెందిన వారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఈ వ్యవహారం రాజకీయ రంగు కూడా దాల్చింది. ప్రతిపక్షాలు ఈ అంశాన్ని తీవ్రంగా ఎత్తిచూపుతుండగా, అధికార పార్టీ నేతలు కూడా వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది. పార్టీ పరువు బజారున పడుతోందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇక దేవస్థానం చైర్మన్‌గా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యవహారాల్లో ఉండడం అనేది భక్తుల మనోభావాలను దెబ్బతీసే అంశమని పలువురు అభిప్రాయపడుతున్నారు. బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని, పదవుల నుంచి తొలగించాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. అదేవిధంగా, దేవస్థానాల నిర్వహణలో ఉన్నవారి ప్రవర్తనపై కఠిన నియమాలు అవసరమని కూడా పలువురు సూచిస్తున్నారు. వీడియో వైరల్ కావడంతో సోషల్ మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. భక్తి స్థలాలకు సంబంధం ఉన్న వ్యక్తులు ఇలాంటి ప్రవర్తన చేయడం సరికాదని నెటిజన్లు విమర్శిస్తున్నారు.అంతే కాకుండా కొంతమంది దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని కోరుతున్నారు. ఈ ఘటన ఎప్పుడు జరిగింది? గెస్ట్ హౌస్ ఎక్కడిది? వీడియో నిజమా కాదా ముందుకొస్తున్నాయి.

# 50 శాతం విమానాల్లో సాంకేతిక లోపం.. భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళన

హైదరాబాద్:దేశంలోని పౌర విమానయాన రంగం భద్రతపై పార్లమెంటరీ ప్యానెల్ తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది. 50 శాతం వాణిజ్య విమానాల్లో సాంకేతిక లోపాలు ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ తాజాగా వెల్లడించింది. ఏడాదికాలంగా చేపట్టిన తనిఖీల్లో వాటిని గుర్తించామని, తరచూ అవే సాంకేతిక సమస్యలు వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నది. జనవరి 2025 నుంచి ఫిబ్రవరి 2026 వరకు 754 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 377 విమానాల్లో లోపాలు ఉన్నట్లు గుర్తించారు. ఆడిట్ చేసిన వాటిలో ఇండిగో విమానాల సంఖ్యే ఎక్కువని.. లోపాలు కూడా వాటిలోనే అధికంగా ఉన్నాయని స్టాండింగ్ కమిటీ ఆన్ సివిల్ ఏవియేషన్ వెల్లడించింది. ఫిబ్రవరి మూడు వరకు 405 విమానాల్లో ఆడిట్ నిర్వహించగా.. 148 ఫ్లైట్లలో లోపాలు ఉన్నాయని పేర్కొన్నది. కొన్ని లోపాలు రిపీట్ అయ్యాయని తెలిపింది. 166 ఎయిరిండియా, 101 ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాల్లో తనిఖీలు చేపట్టారు. వాటిల్లోనూ లోపాలు వెలుగు చూశాయి. దాదాపు సగం ఈ రెండు విమానయాన సంస్థలకు చెందిన వాటిల్లోనే ఉన్నాయి. ఈ స్థాయిలో లోపాలు వెలుగు చూడటంపై కమిటీ ఆందోళన వ్యక్తంచేసింది. ఇవి ప్రయాణికుల



భద్రత, సంస్థల విశ్వసనీయతపై ప్రభావం చూపిస్తాయని హెచ్చరించింది. గత ఏడాది అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత ఎయిరిండియాపై డీజీసీఏ నిర్వహించిన ఆడిట్‌ను కూడా నివేదిక ప్రస్తావించింది. ఆ ఆడిట్‌లో దాదాపు 100 భద్రతాలోపాలను గుర్తించారు. అందులో 7 ఉల్లంఘనలు లెవెల్-1కి సంబంధించినవని, వాటివల్ల తీవ్ర ముప్పు పొంచి ఉండటంతో వెంటనే వాటిని సరిచూసుకోవాలని ఎయిరిండియాకు డీజీసీఏ సూచించింది. విమానాల మోడళ్లను బట్టి శిక్షణ విషయంలో వ్యత్యాసాలు ఉండటాన్ని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ ప్రస్తావించింది. 2025 చివరి నాటికి భద్రతా ఉల్లంఘనలకు సంబంధించి 19 నోటీసులను విమానయాన సంస్థలకు డీజీసీఏ జారీ చేసింది. వాటిలో 9 నోటీసులు ఎయిరిండియాకే వెల్లడించింది.


# వరంగల్ రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి

వరంగల్, మార్చి 27: కాజీపేట--వరంగల్ రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. గురువారం రాత్రి . 374/22-24 డౌన్ లైన్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35-40 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి ట్రైన్ నం. 20806 ఏపీ ఎక్స్‌ప్రెస్ కిందపడి మృతి చెందాడు. రైలు కింద పడటంతో తలకు, ఇతర శరీర భాగాలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు క్రీమ్ కలర్ ఫార్మల్ ప్యాంట్, యాష్ ఒ బ్లూ కలర్ ఫుల్ షర్ట్ ధరించి ఉన్నాడు. సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు, ఎరుపు వర్ణం, నల్లని తల



వెంట్రుకలు, గడ్డం, మీసాలు కలిగి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుడి చేతి పైన "జీునష్ఘుజఋుఎ" అనే ఇంగ్లీష్ పచ్చబొట్టు తప్పా మరే ఇతర ఆధారాలు లభించలేదు.

# మందు బాబులకు షాక్.. వాహనదారులకు అలర్ట్



Office of the
Commissioner of Police
Cyberabad.

RC.No.LB2/310/Notification/Cyb/2025-26 Dt:26.03.2026

NOTIFICATION

In exercise of the powers vested in me under section 20 Telangana State Excise Act, 1968, I Dr. M. Ramesh, IPS., Commissioner of Police, Cyberabad, do hereby order in interest of public peace and tranquility that the Wine/Toddy Shops and Bars attached to Restaurants (Excluding Bars in Star Hotels and Registered Clubs) in the jurisdiction of Cyberabad Police Commissionerate, shall remain closed **on 27.03.2026 between 10:00 hours to 22:00 hours** on account of **"Sri Rama Navami"** Festival-2026.

హైదరాబాద్:హైదరాబాద్‌లో శ్రీరామనవమి వేడుకలు, శోభాయాత్ర నేపథ్యంలో అటు భక్తులకు ఇబ్బంది కలగకుండా, ఇటు శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పోలీస్ యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో నగరంలోని మందుబాబులకు గట్టి షాక్ తగిలింది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం (మార్చి 27) నగరం వ్యాప్తంగా 'డ్రై డే' పాటించాలని అధికారులు ఆదేశించారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో మద్యం విక్రయాలపై పూర్తిస్థాయిలో నిషేధం విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి జారీ చేసిన ఆదేశాల ప్రకారం.. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు (కొన్ని ప్రాంతాల్లో రాత్రి 11 గంటల వరకు) అన్ని రకాల వైన్ షాపులు, బార్లు, క్లబ్బులు మూసి ఉంచాలి. శోభాయాత్రలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడటమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు, సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే భారీ శోభాయాత్ర దృష్ట్యా నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు అమల్లోకి వచ్చాయి. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు యాత్ర సాగే మార్గాల్లో వాహనాలకు అనుమతి ఉండదు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్ల వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. అలాగే మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో దళారుల దందా...

మెదక్, మార్చి 27 : కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకత లోపిస్తుంది. సామాన్యుడు వెళ్లి సొంతంగా పనిచేసుకులేని పరిస్థితి మెదక్ జిల్లాలో ఉంది. పని కోసం నేరుగా కార్యాలయానికి వెళ్లినా సవలక్ష అడ్డంకులు చెప్పుతూ పనులు చేయడం లేదు. నిబంధనల పేరుతో సంతకం చేయకుండా తిరస్కరిస్తున్నారు. అన్ని సక్రమంగా ఉన్నా పని పూర్తి కావాలంటే రోజుల తరబడి ఆఫీసుల చుట్టూ తిరగవలసిన పరిస్థితి ఉంది. అదే దళారుల సహాయంతో వెళ్తే క్షణాలలో ఫైలు చూసి సంతకాలు పెడుతున్నారు. తెలంగాణ పర్యాటకం ప్రభుత్వ కార్యాలయంలో నిర్ణీత సమయంలో పౌర సేవలు పొందే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఏ సేవలను ఎన్ని రోజుల్లో పొందే వీలు ఉంటుందో కార్యాలయంలో సిటిజన్ చార్టర్లు ఏర్పాటుచేసిన ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వ కార్యాలయంలో దళారులను ఆశ్రయించి ముడుపులు చెల్లించుకుంటే పనులు చేయించుకుని పరిస్థితి ఉంది. మెదక్ జిల్లాలో పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాల తీరుపై నమస్తే తెలంగాణ ప్రత్యేక కథనం ఇది..రెవెన్యూ మీ-సేవ నిర్వాహకులదే పెత్తనం..?రెవెన్యూ శాఖలో పనులు కావాలంటే ముందుగా మీసేవ నిర్వాహకులను కలవాల్సిన పరిస్థితి జిల్లాలో నెలకొంది. రైతుల పాస్ పుస్తకాలు 1బి తో పాటు ఇతర రిజిస్ట్రేషన్లు కావాలంటే ముందుగా మీసేవ నిర్వాహకులను సంప్రదించాల్సి వస్తుంది. కొందరు రెవెన్యూ అధికారులు మీసేవ నిర్వాహకులను మధ్యవర్తిగా చేసుకుని మామూళ్లు వసూలు చేస్తున్నారు. కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రం తోపాటు నివాస ధ్రువీకరణ పత్రం కావాలన్నా మీసేవ నిర్వాహకులకు డబ్బులు ఇవ్వవలసిన పరిస్థితి. భూముల రిజిస్ట్రేషన్ లో చిన్న తప్పు ఉన్నా రిజిస్ట్రేషన్ చేయకుండా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. రెవెన్యూ శాఖలో పనులు



కావాలంటే నిర్వాహకులకు ముందుగానే డబ్బులు చెల్లించాలి. తాసిల్దార్ కార్యాలయంలో కొందరు అధికారులు సిబ్బంది ఏళ్ల తరబడి పాతుకపోవడంతో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయి.రెవెన్యూ శాఖలో పారదర్శకంగా పాలన అందించే వరకూ జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. తాసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రాల కోసం భారీగా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. అవినీతి ఆరోపణలు వచ్చినప్పటికీ జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ చేయడం లేదు. కొందరు అధికారులు నేరుగానే డబ్బులు తీసుకుని పనులు చేస్తున్నారు. పోలీస్ స్టేషన్‌లోనూ పెరిగిన అవినీతి..పోలీస్ స్టేషన్‌లోనూ అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయి. మెదక్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నా పోలీస్ శాఖ దాడులు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇసుక మాఫియా నిర్వాహకులు పోలీస్ అధికారులకు ప్రతినెల మామూళ్లు ఇచ్చి అక్రమ వ్యాపారం చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. మెదక్ జిల్లాలో పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి సామాన్యుడు అంత సులువుగా పోలీస్ కనిపించడం లేదు.

# ప్రయాణికులకు ఆర్టీసీ తీపి కబురు.. మహిళలకు పండుగే

హైదరాబాద్:ఆర్టీసీ ప్రయాణికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శుభవార్త చెప్పారు. వచ్చే వారం రోజుల్లో మహిళా సమాఖ్యల ద్వారా 350 కొత్త బస్సులను ప్రారంభిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మహిళా సమాఖ్యల ద్వారా కొత్త బస్సులను కొనుగోలు చేసే ఆర్టీసీకి అద్దెకు పెట్టి మహిళలకు కావలసిన ఆర్థిక మద్దతును ఆర్టీసీ అందిస్తుందని ఆయన తెలిపారు.ఆ జిల్లాలో ప్రతీ మండలానికి ఒక బస్సు అదనంగా కేటాయింపుఆర్టీసీ సేవల విస్తరణ పైన ఆయా జిల్లాల ప్రజాప్రతినిధులతో, అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రతి మండలానికి ఒక బస్సు కేటాయిస్తామని చెప్పారు. మహాలక్ష్మీ పథకం కారణంగా





పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచుతున్నామని తెలిపారు.తెలంగాణలో మహాలక్ష్మీ పథకం అమలుతో పెరుగుతున్న ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ సేవలను విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.ఈ సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, వివేక్ వెంకట్ స్వామి, సీతక్క, వాకిటి శ్రీహరి పాల్గొని తమ తమ నియోజకవర్గాల అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వరంగల్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన ప్రజా ప్రతినిధులు , ఆర్టీసీ ఉన్నతాధికారులు ప్రతి నియోజకవర్గానికి అవసరమైన బస్సులు, కొత్త రూట్లు, బస్ స్టేషన్ల అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు.చిన్న పల్లెలకు మినీ బస్సులపై ప్రతిపాదనలుముఖ్యంగా కొత్త రూట్లలో బస్సులు నడపడం, విద్యార్థుల సమయానికి బస్సులు అందుబాటులో ఉంచడం, చిన్న పల్లెలకు మినీ బస్సులు ప్రవేశపెట్టడం వంటి సూచనలు చేశారు.ములుగు జిల్లాలో ఏటూరు నాగారం డిపో, ములుగు బస్ స్టేషన్ పనులు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క రవాణా శాఖ మంత్రి కి అధికారులకు సూచించారు, మేడారం సమ్మక్క-సారలమ్మ ఆలయం వద్ద శాశ్వత బస్ స్టేషన్ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని చెప్పారు.జిల్లాల వారీగా ఆర్టీసీ కొత్త రూట్లు, బస్సుల పెంపుపై చర్చ వరంగల్ ప్రాంతంలో కాకతీయ యూనివర్సిటీకి ప్రత్యేక బస్సులు, హనుమకొండ బస్ స్టేషన్ ఆధునీకరణ వంటి ప్రతిపాదనలు వచ్చాయి. నిజామాబాద్ జిల్లాలో కొత్త బస్ స్టేషన్లు, అదనపు బస్సులు, పార్కింగ్ సౌకర్యాలపై ఎమ్మెల్యేలు సూచనలు చేశారు. మహబూబ్‌నగర్, గద్వాల, నాగర్‌కర్నూల్ ప్రాంతాల్లో కూడా కొత్త రూట్లు, బస్సుల పెంపు, బస్ డిపోలు ఏర్పాటు వంటి డిమాండ్లు వ్యక్తమయ్యాయి.అలంపూర్, జడ్చర్ల, అచ్చంపేట కోరారు.


## భారీగా బీర్ల ధరలు పెంపు, ఏ బ్రాండ్ ఎంత

హైదరాబాద్:మందు బాబులకు షాక్. బీర్ల ధరలకు భారీగా పెరుగుతున్నాయి. ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో కంపెనీలకు మార్జిన్ ఖర్చులు తగ్గుతున్నాయి. దీంతో తక్షణమే ధరలను పెంచేందుకు కంపెనీలు సిద్ధం అయ్యాయి. కొద్ది రోజుల వ్యవధిలోనే బీర్ల ఉత్పత్తికి ఖర్చు 15 శాతం పెరిగింది. కాగా, ఇదే సమయంలో విదేశీ బ్రాండ్ల ఉత్పత్తుల్లోనూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా అమ్మకాలు భారంగా మారుతున్నాయి. దీంతో.. బీర్ల ధరల పెంపుకు రంగం సిద్ధం చేసారు. కొత్త ధరలు ఫిక్స్ అయ్యాయి.బీర్ల ధరల పెంపుకు రంగం సిద్దమైంది. బీర్ల ఉత్పత్తి ధరలు గణనీయంగా పెరిగాయి. ఫలితంగా ఆ భారం కొనుగోలుదారుల పైన మోపేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయి. ధరలను పెంచక తప్పదని బ్రూవర్స్



అసోషియేషన్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. ఉత్పత్తి ట్యాక్సులు, ఇతర ఖర్చులు పెరగడంతో బీర్ల తయారీ కంపెనీలు సతమతమవుతున్నాయి. పన్నుల కారణంగా ఉత్పత్తి ఖర్చులు 12 నుంచి 15 శాతం వరకు పెరిగాయని, కంపెనీలపై అదనపు భారం పడుతుందని స్పష్టం చేసింది. ఇదే సమయంలో బీరు సీసాల ధరలు ధరలు 20 శాతం పెరిగాయి.

## శ్రీరామనవమి వేడుకల్లో అపశృతి.. వేముల వీరేశంకు తప్పిన ప్రమాదం



నల్లగొండ, మార్చి 27: ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశంకుత్రుటిలో ప్రమాదం తప్పింది. కేతేపల్లి మండలం బండపాలెంలో శ్రీరామ నవమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. శ్రీసీతారాముల కల్యాణోత్సవం నిర్వహిస్తున్న వేదిక అకస్మాత్తుగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు ఈ వేడుకల్లో పాల్గొని వెళ్లిన కొద్దిసేపటికే ఈ ప్రమాదం జరిగింది. సీతారాముల కల్యాణోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఇలాంటి సమయంలో వేదిక కూలడంతో భక్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ఈ అపశృతి జరిగిందంటూ తీవ్రంగా విమర్శించారు.

# తెలంగాణాలో వైద్య సేవలు టాప్.. లెక్కలు చెప్పిన మంత్రి

హైదరాబాద్:తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి ముఖ్యంగా వైద్య, విద్యా రంగానికి పెద్దపీట వేస్తోంది. గత ప్రభుత్వంతో పోల్చుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణలో వైద్య సేవలు పెరిగాయని అసెంబ్లీ సాక్షిగా మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. దీనికి సంబంధించిన లెక్కలు కూడా ఆయన సభావేదికగా చెప్పారు. రాష్ట్రంలో పేద, మధ్యతరగతి వర్గాల వైద్యసేవలకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.ఆరోగ్యశ్రీ ద్వారా 9.45 లక్షల మందికి ఉచిత వైద్య సేవలుతెలంగాణలో కొత్త ప్రభుత్వం వచ్చాక ఆరోగ్యశ్రీ ద్వారా 9.45 లక్షల



మందికి ఉచిత వైద్య సేవలు అందాయని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు. గతానికి ఇప్పటికి చాలా తేడా అని చెప్పిన ఆయన, గతంలో ఏటా సగటున 2.5 లక్షల మందికి సేవలు అందేవని, ఇప్పుడు ఏటా 4 లక్షల మంది ఆరోగ్యశ్రీ సేవలను వినియోగించుకుంటున్నారని తెలిపారు.శాసనసభలో ఆరోగ్యశ్రీ బకాయిలపై ప్రశ్నలకు జవాబిచ్చిన మంత్రి, ప్రైవేటు ఆసుపత్రులకు ప్రస్తుతం సుమారు రూ.250 కోట్ల మేర మాత్రమే బకాయిలున్నట్లు స్పష్టం చేశారు. ఆరోగ్యశ్రీ అమలుపైన మాత్రమే కాదు ఆరోగ్యశ్రీ సేవలు పరిధిని కూడా పెంచినట్టు తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులకు క్రమం తప్పకుండా గ్రీన్‌ఛానల్ ద్వారా చెల్లింపులు జరుపుతున్నాం అని మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణంలో వేగంప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించే దిశగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణంలో వేగం పెంచి త్వరితగతిన అందుబాటులోకి తెస్తామన్నారు. ఆరోగ్యశ్రీలో చేరేందుకు ప్రైవేటు ఆసుపత్రులు ఆసక్తి చూపిస్తున్నాయని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటికి 330 ప్రైవేటు ఆసుపత్రుల్లో మాత్రమే ఆరోగ్యశ్రీ సేవలు అందగా, ఇప్పుడు వాటిసంఖ్య 537కు చేరిందని పేర్కొన్నారు.ములుగు, నారాయణపేట వంటి మారుమూల జిల్లాల్లోని ఆసుపత్రుల్లో కూడా ఆరోగ్యశ్రీ సేవలు అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి దామోదర రాజనర్సింహ వెల్లడించారు. ప్రైవేటు ఆసుపత్రుల కంటే ప్రభుత్వ ఆసుపత్రులకు మేలు జరిగేలా వాటిని తున్నామన్నారు.


# భద్రాద్రి రాముడి గోత్రం ఏంటి మీకు తెలుసా



భద్రాద్రి:శ్రీరామ నవమి అనగానే భక్తకోటికి ముందుగా గుర్తుకు వచ్చేది భద్రాచల క్షేత్రం. సీతారాముల కల్యాణోత్సవాన్ని కళ్లారా చూసి తరించాలని లక్షలాది మంది భక్తులు వేచి చూస్తుంటారు. అయితే, గత కొన్నేళ్లుగా భద్రాద్రి రాముడి 'గోత్రం', 'ప్రవర' విషయంలో ఒక ఆసక్తికరమైన, అంతకంటే మిన్నగా వివాదాస్పదమైన చర్చ సాగుతోంది. అసలు రాముడి గోత్రం ఏది? మనుషుల లాగే దేవుడికి కూడా గోత్రం ఉంటుందా? అనే ప్రశ్నలు ఇప్పుడు అందరినీ ఆలోచింపజేస్తున్నాయి.సాధారణంగా హిందూ సంప్రదాయం ప్రకారం త్రేతాయుగంలో జన్మించిన శ్రీరాముడు క్షత్రియుడు. ఆయన రఘువంశానికి చెందిన వాడు కాబట్టి, ఆయన వంశ గురువు వశిష్ఠ మహర్షి పేరు మీదుగా 'వశిష్ఠ గోత్రం' చెప్పడం ఆనవాయితీ. అయితే, భద్రాచల దేవస్థానంలో కల్యాణం నిర్వహించేటప్పుడు అర్చకులు వశిష్ఠ గోత్రం కాకుండా 'అచ్యుత గోత్రం' అని, రాముడి పేరును 'రామచంద్ర'కు బదులు 'రామనారాయణ' అని పిలుస్తున్నారని కొందరు పండితులు, పాత్రికేయులు ఆరోపిస్తున్నారు. సీతాదేవి గోత్రాన్ని కూడా గౌతమస నుంచి 'సౌభాగ్య' గోత్రంగా మార్చేశారన్నది వారి ప్రధాన అభ్యంతరం.హిందూ ధర్మశాస్త్రాల ప్రకారం.. దేవుడికి కూడా కల్యాణ సమయాల్లో గోత్రం, ప్రవర చెప్పే సంప్రదాయం ఉంది. అయితే ఇది దేవుడి 'స్వరూపాన్ని' బట్టి మారుతుంటుంది. రాముడిని దశరథుడి కుమారుడిగా, మానవ అవతారంగా చూసినప్పుడు ఆయన వంశ పరంపర ప్రకారం వశిష్ఠ గోత్రం చెబుతారు. అదే రాముడిని సాక్షాత్తు సృష్టికర్త అయిన శ్రీమన్నారాయణుడి స్వరూపంగా చూసినప్పుడు, ఆయనకు తల్లిదండ్రులు ఉండరు కాబట్టి 'అచ్యుత గోత్రం' (ఎప్పటికీ పతనం లేనిది అని అర్థం) చెబుతారు.భద్రాచల అర్చకుల ప్రకారం.. ఇక్కడ వెలిసిన స్వామి కేవలం రాముడు మాత్రమే కాదు, ఆయన 'వైకుంఠ రాముడు'. భద్రుడికి దర్శనమివ్వడం కోసం వైకుంఠం నుంచి నేరుగా దిగివచ్చిన చతుర్భుజ రాముడు. అందుకే ఆయనను 'రామనారాయణుడు' అని పిలుస్తామని, ఆగమ శాస్త్రం ప్రకారం అర్చామూర్తులకు 'అచ్యుత గోత్రం' చెప్పడమే సంప్రదాయమని వారు స్పష్టం చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా, రామదాసు కాలం నుండి కూడా ఇదే అనుసరిస్తున్నామని వారు వాదిస్తున్నారు.స్మార్త జం వైష్ణవ..ఈ వివాదం వెనుక హిందూ మతంలోని రెండు ప్రధాన శాఖలైన 'స్మార్త', 'శ్రీవైష్ణవ' సంప్రదాయాల మధ్య ఉన్న వ్యత్యాసాలు కూడా కనిపిస్తున్నాయి. రాముడిని మానవ రూపంలో ఆరాధించే వారు వశిష్ఠ గోత్రం ఉండాలని కోరుతుండగా, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని అనుసరించేవారు ఆయనను పరమాత్మగా భావిస్తూ అచ్యుత గోత్రాన్ని సమర్థిస్తున్నారు.భక్తులు మాత్రం ఏ గోత్రం చెప్పినా, ఏ పేరుతో పిలిచినా ఆపదమొక్కుల వాడు, భద్రాద్రి రాముడు కోరుకుంటున్నారు.

## శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ పవిత్రతకు ప్రతీక: తెలంగాణ గవర్నర్

హైదరాబాద్, మార్చి 27: శ్రీరాముడు ధర్మానికి.. సీతమ్మ తల్లి పవిత్రతకు ప్రతీక అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అభివర్ణించారు. భారతీయ సంస్కృతిలో రామాయణం విశిష్టమైనదని తెలిపారు. రామాయణంలో ఆదర్శ పుత్రుడు, భర్త, పురుషుడిగా నిలబడిన శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన సూచించారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సీతారాంబాగ్ ఆలయం వద్ద శ్రీరామ శోభయాత్రను గవర్నర్ జెండా ఊపి ప్రారంభించారు.అనంతరం గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి నగరంలో శ్రీరామ శోభా యాత్ర, కల్యాణోత్సవం విశేషంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. శోభాయాత్ర భక్తుల ఐకమత్యానికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శోభాయాత్రలో పాల్గొనే భక్తుల ఆధ్యాత్మికత



ఉత్సాహం.. నగర వాతావరణాన్ని ఆధ్యాత్మిక భావనలో నిలుపుతుందని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా చెప్పారు.సీతారాంబాగ్‌లో ప్రారంభమైన శ్రీరామ శోభాయాత్ర రాత్రి 10 గంటలకు సుల్తాన్ బజార్‌లోని హనుమాన్ వ్యాయామశాల వద్ద ముగుస్తుంది. ఈ శోభాయాత్ర జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఇప్పటికే నగర సీపీ సజ్జనార్ తెలిపారు.

# టీమిండియాలోకి వైభవ్ సూర్యవంశీ.. ఇక పరుగుల వరద పారడం ఖాయమా

క్రికెట్ ప్రపంచంలో తారాజువ్వ మాదిరిగా వచ్చిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ప్రస్తుతం భారత క్రికెట్‌లో హాట్ టాపిక్‌గా మారాడు. కేవలం 14 ఏళ్ల 23 రోజుల వయసులోనే ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున అరంగేట్రం చేసి చరిత్ర సృష్టించాడు. తన తొలి మ్యాచ్‌లోనే శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతిని సిక్సర్‌గా మలచి అందరినీ ఆశ్చర్యపరిచాడు. అంతటితో ఆగకుండా, కేవలం మూడో మ్యాచ్‌లోనే గుజరాత్ టైటాన్స్ పై 35 బంతుల్లో సెంచరీ సాధించి, యూసుఫ్ పఠాన్ పేరిట ఉన్న ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డును బద్దలు కొట్టాడు.ఐపీఎల్‌కే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలోనూ వైభవ్ తన సత్తా చాటాడు. ఇటీవల జరిగిన అండర్–19 ప్రపంచకప్ ఫైనల్లో ఇంగ్లాండ్‌పై కేవలం 80 బంతుల్లోనే 175 పరుగులు (15 సిక్సర్లు, 15 ఫోర్లు) చేసి భారత్‌కు టైటిల్ అందించాడు. ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పర్యటనల్లోనూ అతని ప్రదర్శన నిలకడగా ఉండటం



విశేషం.అంతర్జాతీయ క్రికెట్ మండలి నిబంధనల ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ ఆడేందుకు కనీస వయసు 15 సంవత్సరాలు. మార్చి 27, 2026 నాటికి వైభవ్ 15వ ఏట అడుగుపెట్టడంతో, అధికారికంగా టీమిండియా సీనియర్ జట్టుకు ఎంపికయ్యే అర్హత సాధించాడు. గతంలో పాకిస్థాన్‌కు చెందిన హసన్ రజా అతి చిన్న వయసులో టెస్ట్ క్రికెట్ ఆడిన రికార్డు ఉంది. ఇప్పుడు వైభవ్ కూడా అదే దారిలో ముందుకు సాగుతున్నాడు. త్వరలోనే రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలతో కలిసి ఆడే అవకాశం ఈ యువ సంచలనానికి దక్కే అవకాశం ఉంది. ప్రస్తుతం ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున బిజీగా ఉన్న అతడు, మార్చి 30న చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగే మ్యాచ్‌లో మళ్లీ బరిలోకి దిగనున్నాడు.ఇక భవిష్యత్తుపై చూస్తే, 2027 వన్డే ప్రపంచకప్ కోసం టీమిండియా సెలెక్టర్లు వైభవ్‌ను కూడా పరిశీలించే అవకాశాలు కనిపిస్తున్నాయి. అతని ప్రస్తుత ఫామ్, ఆత్మవిశ్వాసం చూస్తుంటే, బీసీసీఐకి ఇది తీపి తలనొప్పిగా మారే అవకాశముంది. మొత్తానికి, చిన్న వయసులోనే భారీ రికార్డులు సృష్టిస్తూ ముందుకు దూసుకెళ్తున్న వైభవ్ సూర్యవంశీ భారత వ్యక్తమవుతోంది.

## భారత ఫుట్‌బాల్ జట్టుకు అవమానం.. స్టేడియంలోకి అనుమతించని సిబ్బంది



ఆసియా కప్ క్వాలిఫయర్‌పై గురి పెట్టిన భారత పురుషుల ఫుట్‌బాల్ జట్టుకు ఘోర అవమానం జరిగింది. ప్రాక్టీస్ మ్యాచ్ ఆడేందుకు వెళ్లిన హెడ్‌కోచ్ ఖలీద్ జమిల్ ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమ తించలేదు. ఫలితంగా మ్యాచ్‌కు ముందు జరగాల్సిన మీడియా సమావేశం జరుగలేదు. ఫుట్‌బాల్ టీమ్‌ను స్టేడియంలోకి ఈమధ్య కాలంలో పేలవమైన ఆటతో నిరాశపరుస్తున్న భారత ఫుట్‌బాల్ జట్టుకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఏఎఫ్‌సీ ఆసియా కప్ క్వాలిఫయర్స్‌లో హాంకాంగ్ మ్యాచ్‌కు సిద్ధమవ్వాలనుకున్న బ్లూ టైగర్స్‌కు కొచ్చిలోని స్టేడియం లోపలికి అనుమతి లభించలేదు. గురువారం కోచ్ ఖలీద్ జమిల్, ముగ్గురు ఆటగాళ్లు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ప్రాక్టీస్ చేసేందుకు వెళ్లారు. కానీ, ఆలిండియా ఫుట్‌బాల్ సంఘం బాకీ డబ్బులు చెల్లించని కారణంగా వారిని సిబ్బంది లోపలికి అనుమతించలేదు.ఈ ఘటనపై కొచ్చి ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడు నవాస్ మీరన్ మాట్లాడుతూ.. అలా ఏం జరగలేదని మొదట బుకాయించాడు. చిన్న సాంకేతిక సమస్య ఏర్పడిందని.. అందుకే కోచ్, ఆటగాళ్లను అనుమతించలేదని అతడు చెప్పాడు. అయితే.. షెడ్యూల్ ప్రకారం భారత ఆటగాళ్లు ప్రాక్టీస్ చేసుకోవచ్చని మీరన్ వెల్లడించాడు. 'ఆసియా కప్ క్వాలిఫయర్ షెడ్యూల్ ప్రకారం జరుగుతుంది. గురువారం జరిగిన సంఘటనకు చిన్నపాటి సాంకేతిక సమస్యే కారణం. ఈ సమస్య త్వరగా పరిష్కారం కానుంది' అని మీరన్ పేర్కొన్నాడు.

## ముంబై ఇండియన్స్‌పై రోహిత్ శర్మ హ్యాట్రిక్.. లిస్ట్‌లో ఎవరెవరు ఉన్నారంటే..



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో విజయవంతమైన సారథుల్లో ఒకడైన రోహిత్ శర్మ అలవోకగా సిక్సర్లు కొడుతాడని తెలుసు. బౌలర్లను వణికిస్తూ తనమార్క్ ఫుల్‌షాట్లతో అలరించే హిట్ మ్యాన్‌కు ఐపీఎల్‌లో అరుదైన రికార్డుంది. బ్యాటుతో విధ్వంసం సృష్టించే రోహిత్.. బంతితోనూ రాణించి హ్యాట్రిక్ తీశాడు. అది కూడా ముంబై ఇండియన్స్‌పైన. ఐపీఎల్ చరిత్రలో అమిత్ మిశ్రా మూడు సార్లు ఈ ఫీట్‌తో రికార్డు నెలకొల్పాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఇప్పటివరకూ వరుసగా మూడు వికెట్లు తీసిన బౌలర్లు ఎవరంటే..ఐపీఎల్ కొత్త సీజన్ వస్తుందంటే చాలు రికార్డుల గురించిన చర్చ జరుగుతుంది. అత్యధిక పరుగులు, ఎక్కువ వికెట్లు.. రికార్డు బ్రేకర్స్ ఎవరు? వంటివి ఓసారి గుర్తు చేసుకుంటారంతా. హ్యాట్రిక్ తీసిన బౌలర్ల పేర్లు కూడా తెరమీదకు వస్తుంటాయి. వీరిలో అమిత్ మిశ్రా రికార్డు స్థాయిలో మూడుసార్లు హ్యాట్రిక్ తీశాడు. ఆరంభ సీజన్‌లోనే దక్కన్ చార్జర్స్‌పై వరుసగా మూడు వికెట్లు తీసిన ఈ లెగ్ స్పిన్నర్.. 2011లో కింగ్స్ లెవన్ పంజాబ్‌పై, 2013లో పుణే వారియర్స్‌పై హ్యాట్రిక్ నమోదు చేశాడు.భారత మాజీ ఆల్‌రౌండర్ యువరాజ్ సింగ్ రెండుసార్లు హ్యాట్రిక్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మ 2009లో ముంబై ఇండియన్స్‌పై హ్యాట్రిక్ తీశాడు. వరుస బంతుల్లో అభిషేక్ మూడో వికెట్ సాధించాడు.

## భారత జట్టుకు అవమానం.. స్టేడియంలోకి నో ఎంట్రీ

భారత ఫుట్‌బాల్ జట్టుకు కేరళలోని కొచ్చిలో చేదు అనుభవం ఎదురైంది. జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం యాజమాన్యం, అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా టీమిండియా హెడ్ కోచ్, ఆటగాళ్లను స్టేడియం లోపలికి అనుమతించకపోవడం ఇప్పుడు క్రీడా వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఏఎఫ్సీ ఆసియా కప్ 2027 క్వాలిఫయర్స్‌లో భాగంగా హాంగ్‌కాంగ్‌తో జరగనున్న మ్యాచ్‌కు ముందు నిర్వహించాల్సిన ప్రీ–మ్యాచ్ మీడియా సమావేశం సందర్భంగా ఈ హైడ్రామా జరిగింది. భారత జట్టు హెడ్ కోచ్ ఖలీల్ జమీల్, కొంత మంది ఆటగాళ్లతో కలిసి మీడియా సమావేశం కోసం స్టేడియానికి చేరుకున్నారు. అయితే కేరళ ఫుట్‌బాల్ అసోసియేషన్ స్టేడియం నిర్వహణ సంస్థకు చెల్లించాల్సిన సెక్యూరిటీ డిపాజిట్ ఇంకా జమ చేయలేదనే కారణంతో భద్రతా సిబ్బంది వారిని లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు.ప్రెస్ కాన్ఫరెన్స్ రద్దుగురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన ఈ అధికారిక విలేకరుల సమావేశం, అధికారుల నిర్లక్ష్యం వల్ల చివరి నిమిషంలో రద్దయింది. ఆటగాళ్లను గేటు వద్దే నిలిపివే యడంపై అభిమానులు మండిప డుతు న్నారు. భారత ఫుట్‌బాల్ చరిత్రలో 13 ఏళ్ల తర్వాత ఒక స్వదేశీ కోచ్ సారథ్యంలో జట్టు ఆడుతున్న క్రమంలో ఇలాంటి ఘటన జరగడం గమనార్హం.ఈ వివాదంపై ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ సోషల్ మీడియా వేదికగా స్పందించింది. స్టేడియం అప్పగింత ప్రక్రియలో కొన్ని పరిపాలనాపరమైన అడ్డంకులు ఎదురైన మాట వాస్తవమేనని.. అయితే మ్యాచ్ నిర్వహణకు ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేసింది. మార్చి 29 నాటికి స్టేడియం పూర్తిగా తమ నియంత్రణలోకి వస్తుందని.. షెడ్యూల్ ప్రకారం మార్చి 31న రాత్రి 7 గంటలకు మ్యాచ్



జరుగుతుందని హామీ ఇచ్చింది.

కొచ్చి స్టేడియంలో కొత్తేమీ కాదు..

కొచ్చిలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఇలాంటి ఘటనలు జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కేరళ బ్లాస్టర్స్ ఎఫ్సీ ప్రెస్ కాన్ఫరెన్స్ సమయంలో కూడా కోచ్ డేవిడ్ కటాలా, ప్లేయర్ రోలిన్ బోర్గ్స్‌లను మీడియా గదిని ఖాళీ చేయాలని ఆదేశించి వివాదానికి తెరలేపారు. దాదాపు 10 ఏళ్ల తర్వాత కొచ్చిలో ఓ అంతర్జాతీయ ఫుట్‌బాల్ మ్యాచ్ జరుగుతున్న తరుణంలో ఇలాంటి నిర్వహణ లోపాలు బయటపడటం విమర్శలకు దారితీస్తోంది.

## ఐపీఎల్ ఓపెనర్: మెట్రో రైల్ లో ఫ్రీ ట్రావెల్: మంత్రులకూ

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 19వ సీజన్ దగ్గరికొచ్చింది. రేపే ఓపెనర్. తొలి మ్యాచ్.. నిరుటి ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు– సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్‌హెచ్) మధ్య జరుగనుంది. ఈ ఐపీఎల్ ఓపెనర్ కు బెంగళూరు ఎం చిన్నస్వామి స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది. ప్రస్తుతం 10 జట్లు తమ సన్నాహకాల్లో నిమగ్నం అయ్యాయి. ప్లేయర్లందరూ తమ జట్లతో కలుస్తున్నారు. ముమ్మరంగా ప్రాక్టీస్ సాగిస్తోన్నారు.ఈ మ్యాచ్ కోసం చిన్నస్వామి స్టేడియంలో భద్రతా ఏర్పాట్లు పటిష్ఠం అయ్యాయి. నగర పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ దీనిపై సమీక్ష నిర్వహించారు. గత ఏడాది జరిగిన తొక్కిసలాట నేపథ్యంలో ముందుజాగ్రత్త చర్యలు తీసుకున్నారు. 2,000 మంది పోలీసులను స్టేడియం వద్ద మోహరింపజేయనున్నారు. అత్యవసర పరిస్థితుల్లో అందుబాటులో ఉండేలా అంబులెన్స్‌లను సిద్ధం చేశారు. క్యూఆర్ కోడ్ టికెటింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టారు.మ్యాచ్‌కు కొద్దిరోజుల ముందు నుంచే పోలీస్ శాఖ అప్రమత్తమైంది. మాక్ డ్రిల్ నిర్వహించింది. గత దుర్ఘటనలు పునరావృతం కాకుండా, భద్రతా లోపాలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని కమిషనర్ సీమంత్ కుమార్ సింగ్ తెలిపారు. సివిల్ డిఫెన్స్, గరుడ ఫోర్స్, అగ్నిమాపక శాఖ బృందాలు అందుబాటులో ఉంటాయి. స్టేడియంలోని అన్ని సీసీటీవీ కెమెరాలను కమాండ్ సెంటర్, కమిషనర్ కార్యాలయాలకు అనుసంధానించి నిఘా ఉంచారు.స్టేడియం లోపలా, వెలుపలా తొమ్మిది అంబులెన్స్‌లు, వాటి రాకపోకలకు ప్రత్యేక మార్గాలున్నాయి. విధుల్లో ఉన్న పోలీసులు మ్యాచ్ చూడటానికి లేదా తమ స్థలాలను విడిచి వెళ్లడానికి అనుమతి లేదు. గేట్ల నియంత్రణ పూర్తిగా పోలీసుల చేతుల్లోనే ఉంటుందని కమిషనర్ స్పష్టం చేశారు. టికెట్లు ఉన్నవారు మాత్రమే స్టేడియం వద్దకు రావాల్సి ఉంటుంది. రోడ్లపైకి రావడం, ఆటగాళ్ల వాహనాలకు అడ్డుపడటం నిషేధం. భద్రత, ట్రాఫిక్ నియంత్రణకు పార్కింగ్ ప్రాంతాలు, రోడ్ డైవర్షన్లు ఏర్పాటయ్యాయి.



మ్యాచ్‌కు పేపర్ టికెట్లకు బదులుగా క్యూఆర్ కోడ్ ఆధారిత టికెట్లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. టికెట్లు ఉన్న వారికి మెట్రో ప్రయాణం ఉచితం. అభిమానుల కోసం అయిదు ప్రదేశాలలో పార్కింగ్ కల్పించారు. అక్కడి నుంచి బస్సుల ద్వారా స్టేడియానికి చేరవచ్చు. స్టేడియం చుట్టూ అదనంగా 50 సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచారు.ఐపీఎల్ ఏర్పాట్లపై కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ క్రికెటర్ వెంకటేష్ ప్రసాద్ ఈ ఉదయం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తో సమావేశం అయ్యారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు టికెట్ల కేటాయింపు అంశం కూడా ఈ సందర్భంగా వారి మధ్య ప్రస్తావనకు వచ్చింది. వారి కుటుంబాలకు నాలుగు చొప్పున కేటాయించాలని కోరగా.. దీనికి ఆయన నిర్ద్వందంగా తిరస్కరించారు. సాధ్యం కాదని తేల్చి చెప్పారు.

ఐపీఎల్ టిక్కెట్ల కోసం రాష్ట్ర ఎమ్మెల్యేల డిమాండ్‌పై ఈ సందర్భంగా శివకుమార్ స్పందించారు. నాలుగు టిక్కెట్లు ఇవ్వడం సాధ్యం కాదని కేఎస్సీఏ తేల్చి చెప్పిందని, అందుకే ఒక్క ఓపెనర్ కు మాత్రమే రెండు టికెట్లు ఇవ్వడానికి అంగీకరించిందని అన్నారు. గతంలో ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రికి ఒక్కో సీటు కేటాయించేవారని, ప్రస్తుతం, కుటుంబ సభ్యులు మ్యాచ్‌లకు హాజరయితేనే రెండు టిక్కెట్లు ఇవ్వాలని మేము అభ్యర్థించినట్లు తెలిపారు. ఓపెనర్ కు రెండు టిక్కెట్లు లభిస్తాయని, తదుపరి మ్యాచ్‌లకు తర్వాత నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

## ఆర్సీబీ మరో స్ట్రోక్.. ఫిట్‌నెస్ టెస్టులో విఫలమైన స్టార్ పేసర్

ఐపీఎల్ ఆరంభానికి ముందే పలు ఫ్రాంచైజీలకు వరుసగా షాక్‌లు తగులుతున్నాయి. పలు జట్లకు చెందిన కీలక ఆటగాళ్లు గాయాలతో టోర్నీ నుంచి వైదొలిగారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు సైతం అదే పరిస్థితి ఎదుర్కొంటోంది. ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. మరో విదేశీ పేసర్ సైతం ఐపీఎల్ ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. శ్రీలంక ఆటగాడు నువాన్ తుషార కు ఆ దేశ బోర్డు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వకపోవడమే అందుకు కారణం.పంతొమ్మిదో సీజన్‌లో ఆర్సీబీని పేసర్ల కొరత వెంటాడుతోంది. గాయం నుంచి కోలుకుంటున్న ప్రధాన పేసర్ జోష్ హేజిల్‌వుడ్ కొన్ని మ్యాచ్‌లకు దూరం కానుండగా.. కేసులో ఇరుక్కున్న యశ్ దయాల్‌పై ఫ్రాంచైజీ వేటు వేసింది. ఈ పరిస్థితుల్లో మరో పేసర్ నువాన్ తుషార మెగా టోర్నీలో ఆడడంపై ఇంకా స్పష్టత రాలేదు. శ్రీలంక బోర్డు అతడికి ఇంకా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ఇవ్వలేదు. దాంతో, తుషార ఈ సీజన్‌కు అందుబాటులో ఉండడంపై



సందేహాలు నెలకొన్నాయి.ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకేశ్రీలంక క్రికెట్ బోర్డు ఇటీవల ఫిట్‌నెస్ ప్రమాణాల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టింది. ఎవరైనా సరే ఫిట్‌నెస్ నిరూపించుకున్నాకే విదేశీ లీగ్స్, ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లభిస్తుంది. తుషార విషయానికొస్తే ఈమధ్య గాయపడలేదు. బౌలింగ్ చేసేందుకు అతడు సిద్ధంగా ఉన్నాడు. కానీ, లంక బోర్డు నిర్దేశించిన ఫిట్‌నెస్ ప్రమాణాలను అందుకోవడంలో మనోడు విఫలమయ్యాడు.

## ఆ తగ్గింపు వినియోగదారులకు కాదు.. కంపెనీలకు మాత్రమే



కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలపై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించినా వాహనదారులకు ఎలాంటి ఊరట లభించలేదు. పెట్రోల్, డీజిల్‌పై లీటర్‌కు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గిస్తున్నట్లు ఇవాళ ఉదయం కేంద్రం ప్రకటించింది. అయితే ఈ తగ్గింపు ప్రయోజనం వినియోగదారులకు చేరదని, రిటైల్ ధరలు యథాతథంగా కొనసాగుతాయని తెలిపింది. ప్రభుత్వరంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు ఎదుర్కొంటున్న భారీ నష్టాలను భర్తీ చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పెట్రోలియం మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది .ప్రస్తుత అంతర్జాతీయ ధరల ప్రకారం.. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు లీటర్ పెట్రోల్‌పై సుమారు రూ.26, లీటర్ డీజిల్‌పై రూ.81.90 చొప్పున నష్టపోతున్నాయి. ఈ కంపెనీలు రోజుకు మొత్తంగా రూ.2,400 కోట్ల నష్టాన్ని భరిస్తున్నాయని మంత్రిత్వ శాఖ వివరించింది. తాజాగా తగ్గించిన రూ.10 ఎక్సైజ్ సుంకం ఈ నష్టాల్లో కొంత భాగాన్ని భర్తీ చేస్తుందని, దీనివల్ల సరఫరాకు అంతరాయం కలుగకుండా చూసుకోవచ్చని పేర్కొన్నది.పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా గత నెల రోజుల్లోనే అంతర్జాతీయంగా ముడి తెలిపింది.

# మొదటి రోజే పరువు పాయే తెల్ల బంతి కాస్తా గులాబీగా మారింది



పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ ఆరంభమే కామెడీని తలపిస్తోంది. లాహోర్లోని గడాఫీ స్టేడియంలో లాహోర్ ఖలందర్స్, హైదరాబాద్ కింగ్స్‌మెన్ జట్ల మధ్య జరిగిన తొలి మ్యాచ్‌లో ఓ వింత పరిస్థితి ఎదురైంది.స్టేడియంలో ప్రేక్షకులు లేకపోవడం, వీఐపీల హంగామా వంటి వివాదాలు సరిపోవన్నట్లు.. ఇప్పుడు ఏకంగా బంతి రంగు మారిపోవడం క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయింది. ఆట సాగుతుండగానే తెల్లటి బంతి కాస్తా గులాబీ రంగులోకి.. ఆపై ఎర్రగా మారిపోయింది. దీనికి కారణం హైదరాబాద్ కింగ్స్‌మెన్ ఆటగాళ్లు ధరించిన జెర్సీల రంగు బంతికి అంటుకోవడమే. సాధారణంగా బంతిని మెరిపించడానికి ప్లేయర్లు తమ దుస్తులకు రుద్దుతుంటారు. అలా రుద్దినప్పుడు జెర్సీ రంగు బంతికి అంటుకుని అది రంగు మారిపోయింది.ఫిర్యాదు చేసిన లబుషేన్.. అంపైర్లు షాక్‌హైదరాబాద్ కింగ్స్‌మెన్ కెప్టెన్ మార్నస్ లబుషేన్ ఈ విషయాన్ని గమనించి వెంటనే అంపైర్లకు ఫిర్యాదు చేశాడు. "నా కెరీర్లో బంతి రంగు ఇలా మారిపోవడం ఎప్పుడూ చూడలేదు" అని లబుషేన్ ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సాధారణంగా బ్యాట్ లేదా ప్యాడ్ తగిలితే కొంచెం రంగు అంటుకుంటుంది.. కానీ ఇలా జెర్సీ వల్ల బంతి కలర్ మారడం అత్యంత అసాధారణమని లబుషేన్ పేర్కొన్నాడు. పరిస్థితిని గమనించిన అంపైర్లు వెంటనే బంతిని మార్చాల్సి వచ్చింది.నెట్టింట ట్రోల్స్.. పింక్ బాల్ మ్యాచ్ అంటూ సైటైర్లు

ఈ ఘటనపై సోషల్ మీడియాలో నెటిజన్లు పాకిస్థాన్ క్రికెట్ బోర్డును ఉతికారేస్తున్నారు. "అంతర్జాతీయ స్థాయి లీగ్‌లో ఇంత నాసిరకం జెర్సీలు వాడుతారా!" అంటూ ప్రశ్నిస్తున్నారు. ఓడిపోయినప్పటికీ హైదరాబాద్ కింగ్స్‌మెన్ జట్టు అధికారిక ఎక్స్ ఖాతా వేదికగా వ్యంగ్యంగా స్పందించింది. "పీఎస్ఎల్ చరిత్రలోనే తొలి పింక్ బాల్ మ్యాచ్ గెలిచినందుకు ప్రత్యర్థి జట్టుకు అభినందనలు" అంటూ పోస్ట్ చేయడంతో

ఈ విషయం మరింత వైరల్ అయింది.

# రామ్‌చరణ్ 'పెద్ది' గ్లింప్స్ పై రివ్యూ



రామ్ చరణ్, బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో వస్తున్న 'పెద్ది' గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సంచలనాలను సృష్టిస్తోంది. గ్లింప్స్ లో రామ్ చరణ్ లుక్ చూస్తుంటే మళ్ళీ 'రంగస్థలం' నాటి చిట్టిబాబు గుర్తుకు వస్తున్నాడని చెప్పొచ్చు. అయితే ఆ క్యారెక్టర్ కన్నా బాగా డెప్త్ ఉన్న క్యారెక్టర్ లా కనిపిస్తోంది. గడ్డం, మాసిపోయిన బట్టలు, ఆ నడకలో ఉన్న గంభీర్యం చరణ్ ఈ సినిమా కోసం ఎంత కష్టపడ్డారో చెబుతున్నాయి. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్ ఉన్నా, ఇది ఒక ఎమోషనల్ యాక్షన్ డ్రామా అని అర్థమవుతోంది. అభిమానులకు పూనకాలు వచ్చేలా వాయిస్ ఓవర్‌బుచ్చిబాబు 'ఉప్పెన'లో చూపించిన విజువల్ గ్రాండియర్ ఈ సినిమాలో కూడా కనిపించింది. ఉత్తరాంధ్ర నేటివిటీని చాలా సహజంగా, పవర్‌ఫుల్ గా తెరకెక్కించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఈ గ్లింప్స్ కి ప్రాణం పోసింది. గ్లింప్స్ లో వచ్చే ఆ పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్ మెగా-నందమూరి అభిమానులకు పూనకాలు తెప్పించేలా ఉంది. ఆర్ఆర్ఆర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ కు, రామ్ చరణ్ కు మధ్య ఉన్న స్నేహబంధాన్ని ఈ గ్లింప్స్ బయటపెట్టింది. ఉత్తరాంధ్ర యాస, అక్కడి వాతావరణాన్ని చాలా 'రా' గా చూపించారు. కలర్ గ్రేడింగ్, ఫ్రేమింగ్ టాప్ క్లాస్ లో ఉన్నాయని చెప్పొచ్చు. గ్లోబల్ స్టార్ ఇమేజ్ కు తగ్గట్టుగా ఒక కొత్త రకమైన మాస్ ఎలివేషన్ రామ్ చరణ్ ఇచ్చారు. 'పెద్ది' గ్లింప్స్ కేవలం ఒక టీజర్ మాత్రమే కాదు, ఇది రామ్ చరణ్ బాక్సాఫీస్ వద్ద చేయబోయే విధ్వంసానికి ఒక చిన్న ఉదాహరణలా కనిపిస్తోంది. భారీగా పెంచిన బాడీని చూపిస్తూ, స్పోర్ట్స్ డ్రామాకు తాను ఎంత సరిగ్గా నప్పుతానో రామ్ చరణ్ మేకోవర్ స్పష్టం చేసింది.

ఈ సినిమా చూసిన తర్వాత ఈ పాత్రలో చెర్రీని తప్పితే మరొకరిని ఊహించలేం. అంతగా ఈ పాత్రలో రామ్ చరణ్ లీనమయ్యారు. నిజం చెప్పాలంటే జూనియర్ ఎన్టీఆర్ ఈ సినిమాను వదులుకొని తప్పుచేశాడనిపిస్తోంది. అద్భుతమైన డ్రామాగా బుచ్చిబాబు దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అంతేకాదు.. అతను సుకుమార్ శిష్యుడిగా, తన టాలెంట్ ను కూడా బయటపెడుతున్నారు.

# రామ్ చరణ్ బర్త్ డే...నగదు బహుమతిని విరాళంగా ఇచ్చి మంచి మనసు చాటుకున్న చిరు



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ 41వ పుట్టినరోజు సందర్భంగా మెగా కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. అదే సమయంలో ఆయన నటిస్తున్న 'పెద్ది' సినిమా నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ అభిమానుల్లో ఉత్సాహాన్ని మరింత రెట్టింపు చేసింది. ఈ గ్లింప్స్‌లో చరణ్ కండలు తిరిగిన శరీరంతో కుస్తీ వీరుడిగా కనిపించడం విశేషం. ఇంతకాలం క్రికెట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందని భావించిన ఈ సినిమా, ఇప్పుడు మల్లయోధుడి కథతో కొత్త కోణాన్ని చూపించడంతో మూవీపై భారీ హైప్ ఏర్పడింది. మెగాస్టార్ చిరంజీవి తన కుమారుడికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో భావోద్వేగ పోస్టు చేశారు. చిన్నతనంలో తన చేయి పట్టుకుని నడిచిన చరణ్, నేడు లక్షలాది మందికి స్ఫూర్తిగా నిలిచాడని గర్వంగా పేర్కొన్నారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, దైవభక్తి వంటి లక్షణాలు చరణ్‌ను మరింత గొప్ప వ్యక్తిగా తీర్చిదిద్దాయని కొనియాడారు. అంతేకాదు చరణ్ బర్త్‌డేను మెగాస్టార్ చిరంజీవి ఎంతో అర్థవంతంగా జరిపారు. ఎన్టీఆర్ అవార్డు ద్వారా వచ్చిన రూ.10 లక్షల నగదు బహుమతిని వివిధ ఫౌండేషన్స్‌కి దానం చేస్తూ తన సేవా మనసును మరోసారి చాటుకున్నారు. ఒక స్వచ్ఛంద సంస్థను సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి స్వయంగా ఆహారం వడ్డించి, దుస్తులు పంపిణీ చేశారు. ఓ సినిమా షూటింగ్ సమయంలో రామ్ చరణ్‌ని వృద్ధులు కలవగా, వారిని ఈ రోజు తన బ్లండ్ బ్యాంక్‌కి ఆహ్వానించి వారికి కొత్త బట్టలు పెట్టి స్వయంగా వడ్డించడం అందరి దృష్టిని ఆకర్షించింది. ఇక ఇదిలా ఉంటే చరణ్ బర్త్ డే సందర్భంగా అల్లు అర్జున్ తన ప్రత్యేక శైలిలో సరదాగా ట్వీట్ చేస్తూ "ఈ ఏడాది 'పెద్ది' నామ సంవత్సరంగా మారాలి" అంటూ విషెస్ చెప్పడం అభిమానులను ఆకట్టుకుంది. అలాగే పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా లెజ్నోవా కూడా తమ కుటుంబం తరపున శుభాకాంక్షలు తెలిపారు.

# విజయ్-త్రిష వివాదంపై సముద్రఖని క్లారిటీ.. నా మాటలను వక్రీకరించారంటూ



తమిళ సినీ, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన విజయ్-త్రిష వివాదంపై ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్రఖని ఎట్టకేలకు స్పందించారు. ఆయన నటించిన తాజా చిత్రం కార్మేని సెల్వం ప్రమోషన్ల సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ అంశంపై స్పష్టత ఇచ్చారు. ఇటీవల ఓ పెళ్లి వేడుకలో విజయ్ , త్రిష కలిసి కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. అదే సమయంలో సముద్రఖని కొందరితో ఈ విషయం గురించి మాట్లాడుతున్న వీడియో బయటకు రావడంతో వివాదం మొదలైంది. ఆ వీడియోలో విజయ్-త్రిష ప్రవర్తనపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అయితే, ఈ ప్రచారాలపై సముద్రఖని క్లారిటీ ఇస్తూ.. "నేను విజయ్‌ను ఎప్పుడూ అవమానించలేదు. నా మాటలను సందర్భానికి సంబంధం లేకుండా కట్ చేసి, తప్పుగా ప్రచారం చేశారు" అని పేర్కొన్నారు. ఆ వీడియోను ఎవరో కావాలనే రికార్డ్ చేసి వైరల్ చేశారని ఆయన ఆరోపించారు. విజయ్‌కు తాను మొదటి నుంచే మద్దతుగా ఉన్నానని, అందుకే కొన్ని విషయాల్లో బాధ వ్యక్తం చేయడం సహజమని సముద్రఖని అన్నారు. వ్యక్తిగత విషయాలను బహిర్గతం చేయడం వల్ల ఎవరికి ఉపయోగం లేదని, ఇలాంటి చర్యలు రాజకీయంగా కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, తాను చెప్పిన మాటల్లో నిజాయితీ మాత్రమే ఉందని, వాటిపై తనకు ఎలాంటి పశ్చాత్తాపం లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ వివరణతో ఈ వివాదానికి కొంతవరకు తెరపడినప్పటికీ, సోషల్ మీడియాలో మాత్రం చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. మొత్తానికి, సముద్రఖని ఇచ్చిన క్లారిటీతో ఈ వివాదం మరో మలుపు తీసుకుంది. ఇప్పుడు ఈ అంశంపై విజయ్ లేదా త్రిష నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాల్సి ఉంది. కాగా, విజయ్ త్రిష కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారని త్వరలో పెళ్లి పీటలు కూడా ఎక్కనున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇటీవల విజయ్ భార్య స్టేట్‌మెంట్‌తో వీరి వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.

# శబ్దాల వెనుక దాగి ఉన్న రహస్యం.. ప్రియదర్శి 'సుయోధన' ఎలా ఉందంటే



టాలీవుడ్‌లో వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న నటుడు ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'సుయోధన'. ప్రజ్వాలా లైన్ క్రియేషన్స్ బ్యానర్‌పై వైఎస్ మాధవ్ రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్, శ్రీరామ నవమి కానుకగా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్రం ఎలా ఉంది అనేది ఒకసారి రివ్యూలో చూద్దాం. కథవరుణ్ (ప్రియదర్శి) సినిమాలకు శబ్దాలను సృష్టించే 'ఫోలే' ఆర్టిస్ట్. అయితే, చిన్నప్పటి నుంచి అతనికి 'సుయోధన' అనే ఒక వింత శబ్దం వినిపిస్తూ, కళ్లముందు దుర్యోధనుడి ఆకారం కనిపిస్తూ భయపెడుతుంటుంది. వరుణ్ తండ్రి మద్దులూరి ప్రకాష్ (సాయి కుమార్) గొప్ప నాటక కళాకారుడు. కొడుకు భయం పోగొట్టడం కోసం తనకిష్టమైన దుర్యోధన పాత్రలు వేయడం కూడా ఆపేసి రాజకీయాల్లోకి ప్రవేశిస్తారు. వరుణ్ జీవితంలోకి హీరోయిన్ సమిత (ద్రిషిక చందర్) ప్రవేశించిన తర్వాత కథ మలుపు తిరుగుతుంది. తనకు వినిపించే ఆ శబ్దానికి, కనిపించే ఆ రూపానికి తన ప్రాణహానితో సంబంధం ఉందని వరుణ్ గుర్తిస్తాడు. ఈ క్రమంలో తన తండ్రిపై జరిగిన దాడి, దాని వెనుక ఉన్న రాజకీయ కోణాలు, అసలు 'సుయోధన' అంటే ఎవరు అనే ఆసక్తికర అంశాలతో ఈ చిత్రం సాగుతుంది.

విశ్లేషణతెలుగు తెరపై ఇప్పటివరకు రాని 'ఫోలే' ఆర్టిస్ట్ నేపథ్యాన్ని దర్శకుడు మాధవ్ రెడ్డి ఎంచుకోవడం విశేషం.

# 'నా సోదరుడి ప్రాణం తీసింది'.. రాహుల్ రామకృష్ణ ఆవేదన.. గడ్డి మందును వెంటనే నిషేధించాలని మోదీ, రేవంత్‌కు అభ్యర్థన



తెలంగాణకు చెందిన సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కుటుంబంలో విషాదం చోటు చేసుకుంది. గడ్డి మందు అని సామాన్య ప్రజానీకం పిలిచే పారాక్వాట్ కలుపు నివారిణి వల్ల రాహుల్ సోదరుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని ఎక్స్ ద్వారా వెల్లడించిన రాహుల్.. వెంటనే ఈ గడ్డి మందును నిషేధించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ మందు తాగిన కేసులు ఎక్కువగా నమోదవుతుండటంతో డాక్టర్లపైనా ఒత్తిడి తీవ్రంగా ఉంటోందని ఆయన తెలిపారు.

సినీ నటుడు రాహుల్ రామకృష్ణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కీలక విజ్ఞప్తి చేశారు. పారాక్వాట్ అనే కలుపు మందును బ్యాన్ చేయాలని కోరారు. ఈ కలుపు నివారిణి కారణంగా తన సోదరుణ్ని కోల్పోయానని చేశారు.

# 'బాహుబలి2', 'పుష్ప2'లో నిజమైన ఇండస్ట్రీ హిట్ ఏది



ధురంధర్2 భారీ హిట్ కొట్టడంతో ఇప్పుడు తెలుగులో సినీ ప్రియులంతా సోషల్ మీడియాలో పెద్ద చర్చ పెట్టారు. అదేమిటంటే.. బాహు బలి 2 పెద్ద హిట్టా? పుష్ప2 పెద్ద హిట్టా అని. బాహుబలి 2 ప్రపంచవ్యాప్తంగా 1,850 కోట్ల రూపాయల గ్రాస్ వసూళ్లు సాధించి ఇండియన్ సినిమా చరిత్రలోనే సరికొత్త రికార్డు నెలకొల్పింది. ముఖ్యంగా హిందీ వెర్షన్‌లో అప్పట్లోనే 500 కోట్లకు పైగా వసూలు చేయడం ఒక సంచలనం అని చెప్పొచ్చు. ఎందుకంటే టికెట్ ధరలు కూడా అప్పుడు చాలా తక్కువ. భారతీయ సినిమాకు 'పాన్-ఇండియా' మార్కెట్ ఉందనే విషయాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన సినిమా ఇది. అప్పటివరకు ఉన్న అన్ని ప్రాంతీయ రికార్డులను క్లీన్ స్వీప్ చేసింది. జాతీయ స్థాయిలో ఒక తెలుగు సినిమాకు దక్కిన గౌరవం పరంగా దీనికి సాటి మరొకటి లేదు. అంతేకాదు.. అప్పటి నుంచి తెలుగు సినిమానే భారతీయ సినీ పరిశ్రమను శాసించే స్థితికి చేరుకుంది. ఇదంతా రాజమౌళి చలవే. పర్వాలేదనిపించే రీతిలోనే..అల్లు అర్జున్ నటించిన పుష్ప2 బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టించిందని చెప్పొచ్చు. విడుదలైన అతి తక్కువ కాలంలోనే రూ.1800 కోట్ల వసూళ్లు సాధించింది. కేవలం హిందీ బెల్ట్‌లోనే ఇది 1,000 కోట్లకు పైగా గ్రాస్ సాధించడం గమనార్హం. అయితే పుష్ప2 టికెట్ ధరలు చాలా అధికంగా అమ్మారు. అంతేకాకుండా ఈ సినిమా రెండు తెలుగు రాష్ట్రాల వరకు చూసుకుంటే ఇండస్ట్రీ హిట్ అవదు. ఎందుకంటే పుష్ప మొదటి భాగానికి చాలాచోట్ల నష్టాలు వచ్చాయి. రెండో భాగం పర్వాలేదనిపించేరీతిలోనే ఆడింది. వసూళ్లలో పుష్ప 2 ముందున్నప్పటికీ, టికెట్ల ధరల పెరుగుదల వల్ల కలెక్షన్లు ఎక్కువగా కనిపిస్తాయి. కానీ ఎంతమంది చూశారు అనే కోణంలో చూస్తే మాత్రం బాహుబలి 2 ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. బాహుబలి 2ని థియేటర్లలో సుమారు 10 కోట్ల మందికి పైగా చూశారు. ఇప్పటికీ ఇండియన్ సినిమా చరిత్రలో ఇన్ని కోట్ల టికెట్లు అమ్ముడైన సినిమా మరొకటి లేదు.

# సినీ ఇండస్ట్రీలో సమానత్వం లేదు.. మహిళలంటే ఇప్పటికీ చిన్న చూపే


## – సమంత



స్టార్ హీరోయిన్ సమంత సినీ పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. మహిళలు తమ గుర్తింపు కోసం పురుషుల కంటే రెట్టింపు కష్టపడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇతరుల సౌకర్యం కోసం ఆడవారు తమ అభిప్రాయాలను, ఆశయాలను త్యాగం చేయడం ఒక అలవాటుగా మారిపోయిందని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రతి చిన్న విషయానికి క్షమాపణలు చెప్పడం ఆపాలని, కష్టపడి సంపాదించుకున్న గౌరవాన్ని గర్వంగా అనుభవించాలని పిలుపునిచ్చారు. తెలుగు చిత్ర పరిశ్రమలో 'ఏ మాయ చేసావే' చిత్రంతో అడుగుపెట్టి పాన్ ఇండియా స్టార్‌గా ఎదిగింది నటి సమంత . కేవలం నటిగానే కాకుండా, సామాజిక అంశాలపై గళం విప్పే వ్యక్తిగా ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉంది. తాజాగా 'ది హాలీవుడ్ రిపోర్టర్ ఇండియా' నిర్వహించిన ఒక ముఖాముఖిలో పాల్గొన్న సమంత, సినీ రంగంలో మహిళలు ఎదుర్కొం టున్న సవాళ్లు, వారి స్థితిగతులపై అత్యంత ధైర్యంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు.

సమాజంలో లేదా వృత్తిపరమైన రంగాల్లో మహిళలు ఇతరుల సౌకర్యం కోసం తమ సొంత ఇష్టాలను, ఆశయాలను ఎలా వదులుకుంటున్నారో సమంత విడమర్చి చెప్పారు. "మనం ఇతరుల కోసం మన షెడ్యూళ్లను, అభిప్రాయాలను మార్చుకోవడమే కాకుండా, మన లక్ష్యాలను కూడా త్యాగం చేస్తున్నాం. విచారకరమైన విషయం ఏమిటంటే, ఇదొక త్యాగం అని కూడా గుర్తించలేనంతగా మనం దీనికి అలవాటు పడిపోయాం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలు పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువగా క్షమాపణలు చెబుతారని, ప్రతిదానికీ 'సారీ' చెప్పే ధోరణిని ఇకనైనా వీడాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు తమ ప్రతిభతో సంపాదించుకున్న గౌరవాన్ని గర్వంగా స్వీకరించాలని సమంత సూచించారు. ఎవరిదో ప్రశంస కోసం వేచి చూడాల్సిన అవసరం లేదని, తమ హక్కుల కోసం నిరంతరం పోరాడటం కంటే, ఆ హక్కులను స్వేచ్ఛగా అనుభవించే స్థితికి మహిళలు చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. లక్ష్యాలను కలిగి ఉండటం బలహీనత కాదని, అది వ్యక్తిత్వానికి బలమని ఆమె స్పష్టం చేశారు. భవిష్యత్తులో సినిమాలను చూసే ధోరణిలో మార్పు రావాలని సమంత కోరుకుంటున్నారు. "మహిళా ప్రధాన చిత్రాలను ఏదో ఒక ప్రత్యేక విభాగంలా (ఫీమేల్ లీడ్) చూడటం ఆపాలి.

# భర్త సినిమాను ప్రేక్షకుల మధ్య చూసిన యామీ గౌతమ్.. తన సీన్ రాగానే సిగ్గుతో ముఖం దాచుకున్న నటి



బాలీవుడ్ నటి యామీ గౌతమ్ తన భర్త ఆదిత్య ధర్ దర్శకత్వంలో రూపొందిన భారీ యాక్షన్ చిత్రం 'ధురంధర్ 2: ది రివెంజ్' సక్సెస్‌ను సాధారణ ప్రేక్షకుల మధ్య ఎంజాయ్ చేశారు. మార్చి 19న విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరి సంచలనం సృష్టిస్తున్న తరుణంలో, యామీ ముంబైలోని ఒక రద్దీగా ఉన్న థియేటర్‌లో సినిమా చూస్తూ కనిపించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. తన సోదరి సురిలీ గౌతమ్‌తో కలిసి హౌస్‌ఫుల్ థియేటర్‌కు వెళ్లిన ఆమె, ప్రేక్షకులు తనను గుర్తుపట్టకుండా ఉండేందుకు ముఖాన్ని దాచుకుంటూ చాలా జాగ్రత్తలు తీసుకున్నారు. అయితే ఈ చిత్రంలో ఆమె చేసిన 'నర్సు' కామియో రోల్ తెరపై రాగానే పక్కనే ఉన్న సోదరి వీడియో తీయడం మొదలుపెట్టడంతో, యామీ ఒక్కసారిగా సిగ్గుపడిపోయారు. ఆ సమయంలో తన ముఖాన్ని కవర్ చేసుకుంటూ సోదరిని వారించిన దృశ్యాలు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ స్పై థ్రిల్లర్‌లో సంజయ్ దత్, అర్జున్ రాంపాల్, ఆర్. మాధవన్ వంటి అగ్ర నటులు నటించగా, 2026లో ఇది అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ విజయంపై స్పందిస్తూ సురిలీ గౌతమ్ తన సోదరిని 'లక్కీ ఛార్మ్' అని అభివర్ణించగా, యామీ తన ఆనందాన్ని పంచుకున్నారు. ప్రేక్షకుల మధ్యే ఉండి కూడా ఎవరూ గుర్తుపట్టకుండా సినిమాను ఎంజాయ్ చేసిన యామీ గౌతమ్ సరదా వీడియో ఇప్పుడు చేస్తోంది.

# మా పాత్రలతో అవార్డులు గెలిచారు.. మా కష్టాల్లో ఎక్కడున్నారు ట్రాన్స్ బిల్లుపై స్టార్ హీరోల మౌనాన్ని ప్రశ్నించిన నటి




కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ట్రాన్స్‌జెండర్ పర్సన్స్ (హక్కుల పరిరక్షణ) సవరణ బిల్లు 2026'పై ట్రాన్స్‌జెండర్ నటి, కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డు గ్రహీత నేఘా షాహిన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఒక వీడియోను విడుదల చేసిన ఆమె, తెరపై ట్రాన్స్‌జెండర్ పాత్రలు పోషించి స్టార్‌డమ్ సంపాదించుకున్న నటుల మౌనాన్ని ఘాటుగా ప్రశ్నించారు. ముఖ్యంగా విజయ్ సేతుపతి (సూపర్ డీలక్స్), రాఘవ లారెన్స్ (కాంచన), మరియు కాళిదాస్ జయరామ్ (పావ కదైగల్) వంటి నటులు మా కష్టాలను సినిమాల్లో చూపిస్తూ అవార్డులు, గుర్తింపు పొందుతున్నారని, కానీ నిజ జీవితంలో మా హక్కులకు భంగం కలిగే చట్టాలు వస్తున్నప్పుడు ఎందుకు స్పందించడం లేదని ఆమె నిలదీశారు. మౌనం వహించడం అంటే పరోక్షంగా ఈ అన్యాయానికి మద్దతు తెలపడమేనని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాన్స్ జెండర్లు తమ గుర్తింపును నిరూపించుకోవడానికి మెడికల్ బోర్డు సర్టిఫికేట్ పొందాలనే నిబంధనను ఆమె తీవ్రంగా తప్పుబట్టింది. సాధారణ వ్యక్తులు ఎవరైనా తమ లింగాన్ని నిరూపించుకోవడానికి ఇలాంటి పరీక్షలు ఎదుర్కొంటున్నారా అని ఆమె ప్రశ్నించారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ కూడా ఈ బిల్లుపై పునరాలోచించాలని కోరిన నేపథ్యంలో, తాను కూడా డీఎంకే పార్టీ తరపున ఈ పోరాటంలో పాల్గొంటున్నట్లు ఆమె స్పష్టం చేశారు. క్వీర్ కాస్టింగ్ సంస్థ ద్వారా ట్రాన్స్‌జెండర్లకు సినీ అవకాశాల కోసం కృషి చేస్తున్న నేఘా, సినీ పెద్దలు ఇకనైనా తమ సామాజిక బాధ్యతను చేశారు.

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567